ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -162 పేజీలు - 08 వెల - 04/- గురువారం 3 ఏప్రిల్ 2025



## టాటా ఇన్నోవేషన్ హబ్‌కు సహకరించండి

- పెట్టుబడులతో ముందుకు వస్తే అభివృద్ధి సాధ్యం
- నూతన ఆవిష్కరణలకు ఎపి హబ్ కావాలి
- పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలతో భేటీలో చంద్రబాబు

అమరావతి,ఏప్రిల్ 02 ఆంధ్ర ప్రగతి: రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్'ని తీర్చిదిద్దేందుకు... 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంటప్రెన్యూర్' సంకల్పాన్ని నిజం చేసేందుకు పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థలు, ప్రొఫెసర్లు, మేధావులు ముందుకురావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ నుంచి కొత్తగా పారిశ్రామిక వేత్తలు రావాలని, నూతన ఆవిష్కరణలకు ఏపీ హబ్ కావాలని, అదే స్థాయిలో పెట్టుబడులు కూడా ఆశిస్తున్నామని అన్నారు. అందిరిలో స్ఫూర్తి నింపేందుకే ఇన్నోవేషన్‌కు హబ్‌కు రతన్ టాటా వంటి గొప్ప వ్యక్తి పేరు పెట్టామని చెప్పారు. బుధవారం సచివాలయంలో పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు, మిగతాది 2లో...

# వక్ఫ్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

**అనుకూలంగా 288... వ్యతిరేకంగా 232 ఓట్లు**

- 14 గంటలకు పైగా సుదీర్ఘ సమావేశం
- తెల్లవారుజాము వరకూ చర్చ
- అధికార, విపక్షాల విమర్శలు, ప్రతి విమర్శలతో మార్మోగిన సభ
- ప్రభుత్వంపై ఆరోపణలను తిప్పికొట్టిన రిజిజు, అమిత్ షా
- మైనారిటీల హక్కులను హరిస్తున్నారని ప్రతిపక్షాల ధ్వజం



**న్యూ ఢిల్లీ**ఏప్రిల్ 02 ఆంధ్ర ప్రగతి: సుదీర్ఘ సంవాదాల అనంతరం వక్ఫ్ (సవరణ) బిల్లు-2025కు లోక్సభ ఆమోదం తెలిపింది. విపక్ష ఇండియా కూటమి, ఎంఐఎం తదితర పక్షాల ఆరోపణలను, విమర్శలను అధికార పక్షం గట్టిగా తిప్పికొట్టింది. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు దీటుగా జవాబిచ్చారు. అధికార, విపక్ష సభ్యుల వాద ప్రతివాదాలతో సభ ప్రతిధ్వనించింది. బుధ వారం మధ్యాహ్నం నుంచి గురువారం తెల్లవారు జాము 2.15 గం.లు దాటే వరకూ చర్చ, ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది. బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటు వేశారు. 56 ఓట్ల తేడాతో ప్రతిపక్షాల అభ్యంత రాలు వీగిపోయాయి. ఇటీవలి కాలంలో ఇంత సుదీర్ఘ సమయం పాటుమిగతా 2లో...


2లో

## ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన నాగబాబు...

- సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు
- ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా నాగబాబు ఏకగ్రీవం
- నాగబాబుతో ప్రమాణ స్వీకారం చేయించిన మండలి ఛైర్మన్ మోషేన్ రాజు
- సతీసమేతంగా చంద్రబాబును కలిసిన నాగబాబు

## నేను ఏది నమ్ముతానో అదే పాటిస్తాను

- తాడేపల్లిలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో జగన్ సమావేశం
- విలువలు, విశ్వసనీయతను నమ్మే వ్యక్తిని నేను అంటూ జగన్ ప్రసంగం
- పార్టీ కూడా అలాగే ఉండాలని ప్రతిక్షణం ఆశిస్తున్నానని వెల్లడి




2లో


## రక్షణ రంగంలో పెండింగ్ ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేయండి..

ఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను కలిసిన టి.జి భరత్


4లో

## సెంట్రల్ వర్సిటీ భూములపై విచారణ

- నేటికి వాయిదా వేసిన హైకోర్టు
- ఎక్కడా చెట్లను నరకవద్దని ఆదేశాలు




హైదరాబాద్ఏప్రిల్ 02 ఆంధ్ర ప్రగతి:హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములపై విచారణను తెలంగాణ హైకోర్టు గురువారానికి వాయిదా వేసింది. ఈ భూముల్లోని చెట్లను గురువారం వరకు కొట్టివేయొద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. కంచ గచ్చిబౌలి భూ వివాదంపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ తరఫు సీనియర్ కౌన్సిల్ రవిచంద్.. తన వాదనలు వినిపించారు. జీవో 54ను రద్దు చేయాలని కోరుతూ వాదనలు జరిగాయి. వట ఫౌండేషన్ తరఫున సీనియర్ లాయర్ నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. ఆ క్రమంలో నిబంధనలకు విరుద్ధంగా టీజీఐఐసీకి భూములు అప్పగించారని తెలిపారు.
మిగతాది 2లో...

## తక్షణం కాల్పుల విరమణ ప్రకటించాలి

కేంద్రంతో శాంతి చర్చలకు మేం సిద్ధం లేఖ విడుదల చేసిన మావోయిస్ట్ కేంద్ర కమిటీ


2లో

## బిసి రిజర్వేషన్ బిల్లును ఆమోదించకపోతే ధర్మ యుద్ధమే

- కేంద్రానికి రేవంత్ రెడ్డి వార్నింగ్ ..
- జంతర్ మంతర్ వద్ద బీసీ సంఘాల ధర్నా
- బీసీల గొంతును వినిపించడానికే
- కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వెల్లడి



న్యూ ఢిల్లీ ఏప్రిల్ 02 ఆంధ్ర ప్రగతి: బీసీ రిజర్వేషన్ల కోసమే ఢిల్లీ కి వచ్చామని, తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లుకు కేంద్రంలోని మోదీ సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు
మిగతాది 2లో...

## ప్రకాశం జిల్లాలో పారిశ్రామిక వెలుగులు



- ప్రకాశం జిల్లా దివాకరపల్లి వద్ద రిలయన్స్ సీబీజీ ప్లాంట్‌కు మంత్రి లోకేశ్ శంకుస్థాపన
- రిలయన్స్ ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేసిన మంత్రి
- రాష్ట్రంలో రూ.65వేల కోట్ల పెట్టుబడి పెట్టనున్న రిలయన్స్
- 2.50 లక్షల మందికి ఉపాధి

కనిగిరి ఏప్రిల్ 02 ఆంధ్ర ప్రగతి: ఏపీలో వెనుకబడిన ప్రకాశం జిల్లాలో పారిశ్రామిక వెలుగులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పీసీపల్లి మండలం దివాకరపల్లి గ్రామ సమీపంలో రిలయన్స్ న్యూ ఎనర్జీ సంస్థ ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ కంప్రెస్డ్ బయోగ్యాస్(సీబీజీ) ప్లాంట్ కు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు.మిగతా 2లో...

# నేను ఏది నమ్ముతానో అదే పాటిస్తాను

## తాడేపల్లిలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో జగన్ సమావేశం

అమరావతి,ఏప్రిల్ 02 ఆంధ్ర ప్రగతి:
వైసీపీ అధినేత జగన్ ఇవాళ తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో సమావేశమయ్యారు. కూటమి ప్రభుత్వ ఆగడాలను ధైర్యంగా ఎదుర్కొన్నారంటూ వారిని ఆయన అభినందించారు. "మిమ్మల్ని చూస్తుంటే చాలా గర్వంగా ఉంది. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలని నమ్మే వ్యక్తిని. నేను అలాగే ఉంటాను, పార్టీకూడా అలాగే ఉండాలని ప్రతిక్షణం ఆశిస్తున్నాను. నేను ఏది నమ్ముతానో అదే పాటిస్తాను" అని స్పష్టం చేశారు. "ఉప ఎన్నికల్లో మీరు చూసిన తెగువకు, ధైర్యానికి హాట్సాఫ్. మొత్తం 50 చోట్ల ఎన్నికలు జరిగితే, 39 స్థానాలు వైఎస్సార్‌సీపీ గెలిచింది. కార్యకర్తలు తెగింపు చూపారు. తెలుగుదేశం పార్టీకి ఈ స్థానాల్లో ఎక్కడా గెలిచే నంబర్లు లేవు. వారికి సంఖ్యా బలం లేనే లేదు. కానీ... భయాందోళనల మధ్య ఈ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలనుకుంది. పోలీసులతో



భయపెట్టి, బెదిరించారు. ఇన్ని సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నానని చెప్పుకుంటున్న చంద్రబాబుకి బుద్ధిలేదు. వాస్తవంగా ఈ ఎన్నికలను టీడీపీ వదిలేయాలి. కానీ అధికార అహంకారంతో ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని చూశారు. నిజంగా ఇది ధర్మమేనా? న్యాయమేనా?" అని ప్రశ్నించారు.
తిరుపతి మున్సిపల్ ఉప ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని, విశాఖపట్నంలో అవిశ్వాస తీర్మానం ద్వారా అక్రమాలకు పాల్పడుతున్నారని జగన్ ఆరోపించారు. రామగిరిలో 10కి తొమ్మిది ఎంపీటీసీ స్థానాలు వైసీపీ గెలుచుకున్నా ఎన్నికలు జరగకుండా అడ్డుకుంటున్నారని, పోలీసులే ఎంపీటీసీలను కిడ్నాప్ చేస్తున్నారని ఆయన అన్నారు. బీసీ నాయకుడు లింగమయ్యను చంపేశారని ఆరోపించారు. ప్రతి నియోజకవర్గంలో చంద్రబాబు ఇలాంటి దారుణాలకు పాల్పడుతున్నారని జగన్ విమర్శించారు.
కుప్పంలో 16 ఎంపీటీసీ స్థానాలకు గాను 16 స్థానాలు వైసీపీ గెలుచుకుందని, అయితే ఆరుగురిని ప్రలోభాలకు గురిచేసి తీసుకెళ్లారని, మిగిలిన 9 మందిని ఎన్నికల కేంద్రానికి వెళ్లనీయకుండా అడ్డుకున్నారని జగన్ ఆరోపించారు. కోరం లేకున్నా గెలిచినట్లు ప్రకటించుకున్నారని ఆయన విమర్శించారు.రాబోయే రోజుల్లో వైసీపీ అఖండ మెజార్టీతో గెలుస్తుందని, కార్యకర్తల కోసం కచ్చితంగా పార్టీ నిలబడుతుందని జగన్ అన్నారు. కోవిడ్ కారణంగా కార్యకర్తలకు తాను చేయాల్సింది చేయలేకపోయానని, జగన్ 2.%లా%లో కార్యకర్తల కోసం గట్టిగా నిలబడతానని హామీ ఇచ్చారు.

# బిసి రిజర్వేషన్ బిల్లును ఆమోదించకపోతే ధర్మ యుద్ధమే

(మొదటి పేజీ తరువాయి)
ఈ బిల్లును ఆమోదించకపోతే 10 లక్షల మందితో పరేడ్ గ్రౌండ్‌లో ధర్మయుద్ధం చేస్తామని కేంద్రాన్ని హెచ్చరించారు.ఇక ఈ విషయంపై ఇక ఢిల్లీకి రాబోమని అన్నారు. గల్లీలోనే పోరాటం చేస్తామని అన్నారు.విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ.ఆమోదించిన . బీసీ బిల్లును పార్లమెంట్ ఆమోదించి.. రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు బీసీ సంఘాలు ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నేటి ఉదయం బీసీల పోరు గర్జన ప్రారంభమైంది..
ఈ గర్జనలో పాల్గొన్న రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో కులగణన చేపట్టొద్దంటూ తనపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి ఉన్నా ఆ పని చేశామని అన్నారు. స్థానిక సంస్థలు, చట్ట సభల్లో రిజర్వేషన్లు కావాలంటే జనాభా లెక్క తేలాలన్నారు. అదేవిధంగా రిజర్వేషన్ల అంశాన్ని రాహుల్ గాంధీ దృష్టి తీసుకొచ్చామని అన్నారు. జనాభా తెలియకపోతే రిజర్వేషన్లు ఇచ్చేందుకు లేదని కోర్టులే చెప్పాయని తెలిపారు. దీంతో జనగణనతో పాటు కులగణన చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిందని అన్నారు. దానికి అనుగుణంగా సర్వే చేసి బిసిల లెక్కలు తేల్చామన్నారు..ఈ లెక్కల ప్రకారం బిసి వాటాకు అనుగుణంగా నిధులు, నియామకాలు, చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. బలహీనవర్గాల లెక్క తేల్చాలని మొరార్జీ దేశయ్ మండలి కమిషన్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. 52 శాతం బలహీనవర్గాలకు 27 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని మండలి కమిషన్ ఆనాడే చెప్పిందన్నారు. అయితే, బీజేపీ కుట్ర చేసి మండలి కమిషన్‌కు వ్యతిరేకంగా కమండల్ యాత్ర చేపట్టిందని గుర్తు చేశారు. బీసీల గొంత వినిపించేందుకే ఢిల్లీ లో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని అన్నారు. అసైన్డ్ చట్ట ద్వారా భూస్వాముల స్థలాలను ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కాంగ్రెస్ ఇచ్చిందన్నారు. బీసీలను బలపరిచే ఆలోచనకు బీజేపీ పూర్తి వ్యతిరేకమని అన్నారు.
బీసీల లెక్కలు తేల్చాల్సి వస్తుందని 2021లో జనాభా లెక్కలను వాయిదా వేశారని ఆరోపించారు. దేశంలోనే తొలిసారి తెలంగాణలో బలహీనవర్గాల లెక్క 56.36 శాతంగా తేల్చామని అన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలో కులగణన చేయలేదని సెటైర్లు వేశారు. రిజర్వేషన్లు పెంచడం కేంద్ర పరిధిలోని అంశమని.. ఆ విషయంపై బీజేపీ నేతలు స్పందించడం లేదని అన్నారు. అందుకే తాము ఢిల్లీలో ధర్నా చేపట్టాల్సి వచ్చిందన్నారు. తమకు రిజర్వేషన్లు పెంచుకునేందుకు అనుతిస్తే.. 10 లక్షల మందితో సభ పెట్టి మోడీని సన్మానిస్తామని కామెంట్ చేశారు. దేశంలో రిజర్వేషన్లు పెంచుతారో లేదో ప్రధాని ఇష్టమని.. కానీ, తెలంగాణ రిజర్వేషన్లు పెంచుకునేందుకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీనిని సఖ్యతలో కోరుతున్నామని, ఈ బిల్లును ఆమోదించకుంటే బిసిలతో కలసి ఎర్రకోటపై తమ జెండాఎగురవేస్తామని అన్నారు.. ఇప్పుడు రిజర్వేషన్ ల కోసం ఢిల్లీలో పోరు చేస్తున్నామని, ఇక భవిష్యత్ లో గల్లీ పోరుకు సిద్దమవుతామని రేవంత్ తేల్చి చెప్పారు.బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగి ఈ ధర్నాలో 12 బీసీ సంఘాలకు చెందిన సుమారు1500 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే బీసీల పోరు గర్జనకు కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హాజరయ్యారు.. తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశు కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, బీసీ మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ సహా బీసీ ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, కాంగ్రెస్కు చెందిన బీసీ నేతలు కూడా ధర్నాలో పాలు పంచుకున్నారు. ఇక సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్, డీఎంకే ఎంపీ కనిమొళి, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎన్ సి పి శరద్ పవార్ గ్రూప్ ఎంపి సుప్రియా సూలే తో పాలు 29 రాష్ట్రాల ఓబీసీ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని బిసిలకు సంఘీభావం ప్రకటించారు.

# టాటా ఇన్నోవేషన్ హబ్‌కు సహకరించండి

(మొదటి పేజీ తరువాయి)
విద్యావంతులతో 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్' గురించి ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. ఆర్టీఐహెచ్ వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న టాటా గ్రూపు, టాటా సన్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ సహా మరికొందరు ప్రముఖులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. భారతీయులు దేశవిదేశాల్లో ఎంటర్‌ప్రెన్యూర్లుగా ఎదిగారని, అలాగే తలసరి ఆదాయంలోనూ విదేశీయులు కన్నా ఎక్కువ ఆర్జిస్తున్నారని, వారిలో 30 శాతం తెలుగు ప్రజలు ఉన్నందుకు తనకు గర్వంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. నిజానికి ఇప్పుడు తెలుగు ప్రజలు ఈ స్థాయికి చేరుకోవడానికి తాను మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు తీసుకువచ్చిన సంస్కరణల ఫలితమని చెప్పారు. సీఐఐ సమావేశాలు నిర్వహించడం, ఇంజినీరింగ్ కాలేజీలు నెలకొల్పడం, మైక్రోసాఫ్ట్ సహా ప్రముఖ కంపెనీలు ఏర్పాటయ్యేలా చూడటంతో హైదరాబాద్ దశ-దిశ మారిపోయిందన్నారు. నాడు హైదరాబాద్‌ను ఐటీ- హబ్ చేసినట్టు-గానే, ఇప్పుడు అమరావతిని క్వాంటమ్ వ్యాలీ చేయాలనేది తన సంకల్పంగా చెప్పారు. అలాగే 'వన్ ఫ్యామిలీ - వన్ ఐటీ- ప్రొఫెషనల్' అని గతంలో తాను చేసిన ప్రయత్నాలు మంచి ఫలితాలు ఇచ్చాయని గుర్తు చేశారు. భారతీయులు ఎక్కడ ఉన్నా ఆయా ప్రాంతాలను, అక్కడ పరిస్థితులను ఆకళింపు చేసుకుని ప్రతిభతో రాణిస్తున్నారని అన్నారు. దూరం అనేది ప్రపంచంలో ఒక సమస్య కాదన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు అడుగులు వేశామన్నారు. గతంలో తమ ప్రభుత్వం పీ3 కార్యక్రమాన్ని చేపట్టిందని దాంతో కొన్ని కుటు-ంబాలు ఆర్థికంగా నిలదొక్కుకున్నాయని... ఈసారి జీరో పావర్టీ-పీ4 కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్టు- ముఖ్యమంత్రి చెప్పారు. సమాజంలో ఉన్నత వర్గాలు, అట్టడుగున ఉన్న పేదలకు అండగా నిలవడమేనని అన్నారు. అంబేద్కర్, అబ్దుల్ కలాం వంటి వారు ఇతరుల సహాయంతోనే పైకి వచ్చారని ముఖ్యమంత్రి వివరించారు. మీరందరూ కూడా సమాజంలో సమానతల కోసం, పేదరిక నిర్మూలనకు కదిలిరావాలని, అందరూ పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. 'వన్ ఫ్యామిలి-వన్ ఎంటర్‌ప్రెన్యూర్', జీరో పావర్టీ-పీ4 కార్యక్రమాలు ఎంతో ఉన్నతమైనవని... ముఖ్యమంత్రి ఆశయంపై సమావేశానికి హాజరైన పలువురు హర్షం వ్యక్తం చేశారు. మరోవైపు వచ్చే ఏడాది కల్లా అమరావతిలో బిట్స్ పిలానీ క్యాంపస్ ఏర్పాటు- చేసి ఫస్ట్ బ్యాచ్ అడ్మిషన్లు చేపడతామని బిట్స్ పిలానీ వైస్ చాన్సలర్ వి.రామగోపాలరావు, అలాగే అమరావతి క్వాంటమ్ వ్యాలీలో కూడా తాము భాగస్వామి కావాలనుకుంటు-న్నామని చెప్పారు. విశాఖపట్నంలో జీఎంఆర్ ఐటీ- ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తామని జీఎంఆర్ సంస్థల అధినేత జీఎంఆర్ అన్నారు. వచ్చే ఐదేళ్లలో 20,000 స్టార్టప్‌లు ఏర్పాటు అయ్యేలా చూడాలనేది ప్రభుత్వ లక్ష్యం.
దీంతో లక్ష మందికి ఉద్యోగాలు లభిస్తాయి. 10 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు వస్తాయి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌గా అమరావతి ఉంటుంది. దీనికి గ్రూపు లీడర్‌గా టాటా గ్రూపు ఉంటుంది. ఎల్ అండ్ టీ-, ఎఎంఎన్ఎస్ పార్టనర్లుగా వ్యవహరిస్తాయి. అమరావతి హబ్‌కు రాష్ట్రంలో 5 స్పోక్స్ అనుబంధంగా ఉంటాయి.

## ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన నాగబాబు... సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు

అమరావతి,ఏప్రిల్ 02 ఆంధ్ర ప్రగతి:
ఇటీవల ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. ఇవాళ నాగబాబు ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేశారు. ఏపీ శాసనమండలి చైర్మన్ మోషేన్ రాజు... నాగబాబుతో ప్రమాణ స్వీకారం చేయించారు. మండలి చైర్మన్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు, జనసేన నేతలు హాజరయ్యారు. శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని... భారతదేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడతానని... అంటూ నాగబాబు ప్రమాణం చేశారు. అనంతరం నాగబాబు సతీసమేతంగా ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. నాగబాబు, పద్మజ దంపతులు సీఎం కార్యాలయానికి వెళ్లి చంద్రబాబుకు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా చంద్రబాబు... నాగబాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. నాగబాబుకు శాలువా కప్పి, వెంకటేశ్వరస్వామి ప్రతిమను బహూకరించారు.

## ప్రకాశం జిల్లాలో పారిశ్రామిక వెలుగులు

(మొదటి పేజీ తరువాయి)
రిలయన్స్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ పీఎంఎస్ ప్రసాద్, రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఏపీ, టీఎస్ మెంటర్ పీవీఎల్ మాధవరావు, రిలయన్స్ బయోఎనర్జీ సీఈవో హరీంద్ర కే.త్రిపాఠితో కలిసి భూమిపూజ చేశారు. దివాకరపల్లి వద్ద 475 ఎకరాల్లో రూ.139 కోట్ల పెట్టుబడితో 100 టన్నుల సామర్థ్యంతో రిలయన్స్ సంస్థ సీబీజీ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తోంది. రిలయన్స్ రాష్ట్రవ్యాప్తంగా నెలకొల్పనున్న 500 సీబీజీ ప్లాంట్లలో భాగంగా తొలి ప్లాంటుకు బుధవారం మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు. రిలయన్స్ సంస్థ రాష్ట్రంలో రూ. 65వేల కోట్ల పెట్టుబడితో ఈ ప్లాంట్లను స్థాపించనుంది. తద్వారా 2.50 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. రిలయన్స్ దేశంలో 4 సీబీజీ హబ్‌లను ఏర్పాటు చేయనుండగా అందులో ఒకటి ప్రకాశం జిల్లాలో ఏర్పాటు చేస్తోంది. ముందుగా ప్లాంట్ ఆవరణలోకి చేరుకున్న మంత్రి లోకేశ్ కు కూటమి ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాలవీరాంజనేయస్వామి, సీఎస్ కె.విజయానంద్, కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ఎమ్. అశోక్ రెడ్డి, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య యాదవ్, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, దర్శి ఇంఛార్జ్ గొట్టిపాటి లక్ష్మి, దర్శి మాజీ ఎమ్మెల్యే ఎన్. పాపారావు, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, టూరిజం డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, స్టేట్ అగ్రికల్చర్ మిషన్ వైస్ ఛైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తక్షణం కాల్పుల విరమణ ప్రకటించాలి

### లేఖ విడుదల చేసిన మావోయిస్ట్ కేంద్ర కమిటీ

రాయపూర్,ఏప్రిల్ 02 ఆంధ్ర ప్రగతి: తక్షణం కాల్పుల విరమణ ప్రకటించాలని,కేంద్రంతో శాంతి చర్చలకు మేం సిద్దంగా ఉన్నామని, మావోయిస్ట్ కేంద్ర కమిటీ లేఖ విడుదల చేసింది. దీనిని బట్టి చూస్తే ఇటీవలి వరుస ఎదురుదెబ్బలతో డీలాపడ్డ మావోయిస్టులు ఒక్కసారిగా తమ స్వరం మార్చారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడే మావోయిస్టులు తాజాగా శాంతి చర్చల అంశాన్ని తెరపైకి తెచ్చారు. కేంద్రంతో చర్చలకు తాము సిద్ధమని ఓ లేఖ విడుదల చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ- పేరుతో ఈ లేఖ విడుదలైంది. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ- అధికార ప్రతినిధి అభయ్ కేంద్రానికి ఒక లేఖను విడుదల చేశారు. నక్సల్ ప్రభావిత రాష్ట్రాలైన ఛత్తీస్ ఘడ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, తెలంగాణ, జార్ఖండ్, మహారాష్ట్రలలో తక్షణమే కేంద్ర బలగాలు కాల్పులను నిలిపివేయాలని ఆ లేఖలో కోరారు. తాము కూడా కాల్పుల విరమణను పాటించి శాంతి చర్చలకు సానుకూల వాతావరణాన్ని కల్పిస్తామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలకు ముందుకొస్తే అందుకు తాము సిద్ధంగా ఉన్నామంటూ మావోయిస్టులు ఆ లేఖలో స్పష్టం చేశారు.

## సెంట్రల్ వర్సిటీ భూములపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)
ఈ భూములపై వట ఫౌండేషన్, హెచ్‌సీయూ విద్యార్థులు దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ భూమిని జాతీయ ఉద్యానవనంగా గుర్తించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీంతో హైకోర్టు విచారణ చేపట్టింది. సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా ప్రభుత్వం భూములను టీజీఐఐసీకి అప్పగించిందన్నారు. 2003లో 400 ఎకరాలను అప్పటి ప్రభుత్వం ఐఎంజీ అకడమిక్ భారత్‌కు విక్రయించారని వివరించారు. అంటే.. 5-8-2003లో నాడు ఎకరా భూమిని రూ. 50 వేలకు విక్రయించారని తెలిపారు. ఆ సమయంలో ఒక ఎకరం భూమి రూ. 26 లక్షలు విలువ ఉంటే.. కేవలం రూ. 50 వేలకు విక్రయించారని హైకోర్టు దృష్టికి ఆయన తీసుకు వెళ్లారు. ఇక 2006లో ప్రభుత్వం మారగానే ఈ భూముల విక్రయం.. నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని.. ఈ నేపథ్యంలో వాటిని వెనక్కి తీసుకుందని తెలిపారు. నాటి నుంచి ఐఎంజీ భారత్ కోర్టులో ఈ భూమి కోసం పోరాడుతుందని గుర్తు చేశారు. ఐఎంజీ కేసులో ఇప్పటి వరకు ఈ భూమి ఫారెస్ట్ ఏరియా అని ఒక్క వాదన కూడా జరగలేదని..ఈ విషయాన్ని గమనించాలని హైకోర్టును ఆయన కోరారు. అలాగే ఈ భూమి ఎక్కడా ఫారెస్ట్ ఏరియాగా ప్రభుత్వం నోటిఫై చేయలేదన్నారు. ఇక గూగుల్ మ్యాప్‌లో మాన్సన్ ఏరియా బట్టీ- ఫారెస్ట్ ఏరియాగా కనిపిస్తుందని కోర్టుకు తెలిపారు. ఇది కేవలం ఇండస్ట్రీ భూమి మాత్రమేనని.. ఇది ఫారెస్ట్ ఏరియా మాత్రం కానే కాదని ఆయన వివరించారు. ఇక్కడ హెలిప్యాడ్‌లు సైతం నిర్మించారని గుర్తు చేశారు. డిఫెన్స్ మినిస్టర్ వచ్చినా ఇక్కడే హెలికాప్టర్ ల్యాండ్ అవుతుందని కోర్టుకు ఆయన విన్నవించారు. ఈ వాదనలు విన్న తెలంగాణ హైకోర్టు తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది. గురువారం మధ్యాహ్నం 2.15 గంటలకు ఈ కేసును విచారిస్తామని కోర్టు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో గురువారం వరకు ఆ భూమిలో ఎటువంటి చెట్లు నరకవద్దని ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

# వక్ఫ్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం



(మొదటి పేజీ తరువాయి)
లోక్ సభ భేటీ కొనసా గడం ఇదే ప్రథమం. బిల్లుకు ఎన్డీయే ప్రధాన భాగస్వామ్యపక్షాలైన తెదేపా, జేడీ(యు), శివసేన (శిందే), లోకనశక్తి పార్టీ (రామ్విలాస్) మద్దతి వ్వడంతో బాజపాలో ఉత్సాహం ఇనుమడించింది. మరోవైపు విపక్ష ఇండియా కూటమిలోని పార్టీలుముక్తకంఠంతో బిల్లును వ్యతిరేకించాయి. తీవ్ర నిరసనను ప్రకటించిన ఎంఐఎం అదినేత అసదు ద్దీన్ ఒవైసీ తన చేతిలోని బిల్లు ప్రతిని చించివే శారు. వైకాపా కూడా బిల్లుకు ప్రతికూలంగానే స్పందించింది. చర్చ, ఆమోదం కోసం వక్ఫ్ బిల్లు గురువారం రాజ్యసభ ముందుకు రానుంది..ప్రతిపక్షాల అభ్యర్థన మేరకు ఏర్పాటు చేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీకి అభిప్రాయాలు చెప్పే అధికారం లేకపోతే దాని ఉనికి అర్థరహితం అవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాదిరిగా కమిటీలు రబ్బర్ స్టాంపులు కాదని, మార్పులను అంగీకరించకపోతే కమిటీకి అర్థం లేదని షా వ్యాఖ్యానించారు.అనంతరం స్పీకర్ ఓం బిర్లా వక్ఫ్ సవరణ బిల్లు 2025పై మాట్లాడుతూ... ఎం.ఎన్. కౌల్ మరియు ఎస్.ఎల్. షక్ధర్ రచించిన 'పార్లమెంటు యొక్క ఆచరణ మరియు విధానం' అనే ప్రామాణిక గ్రంథాన్ని ఉటంకించారు. కమిటీకి విస్తృత అధికారాలు ఉంటాయని, అది బిల్లును సవరించడమే కాకుండా పునర్నిర్మించగలదని స్పష్టం చేశారు. కమిటీ బిల్లు యొక్క సారాంశం మారకుండా దాని శీర్షికను మార్చవచ్చు లేదా సంక్షిప్త పేరును కూడా ఇవ్వవచ్చు అని స్పీకర్ తెలిపారు. గతంలో ఇతర కమిటీలు కూడా ఇలాంటి సవరణలు చేశాయని ఆయన గుర్తు చేశారు.గత సంవత్సరం పార్లమెంటులో ప్రతిపక్షాల ఆందోళనల మధ్య ప్రవేశపెట్టిన ఈ బిల్లును పరిశీలన కోసం బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ నేతృత్వంలోని జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపారు. ఫిబ్రవరి 13న కమిటీ తన నివేదికను సమర్పించగా, ఫిబ్రవరి 19న క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అయితే, తమ ప్రతిపాదిత సవరణలను తిరస్కరించారని, తమ అసమ్మతి గళాలను నివేదిక నుండి తొలగించారని ప్రతిపక్ష ఎంపీలు ఆరోపించారు.నివేదికల ప్రకారం, కమిటీ ఎన్డీఏ ఎంపీలు ప్రతిపాదించిన 14 మార్పులను అంగీకరించింది, అయితే ప్రతిపక్ష సభ్యులు సూచించిన 44 సవరణలను తిరస్కరించింది. చట్టానికి పేరు మార్చడం, ముస్లిమేతరులను వక్ఫ్ బోర్డుకు ముఖ్య కార్యనిర్వహణాధికారిగా నియమించడానికి అనుమతించడం, రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం ఇద్దరు ముస్లిమేతర సభ్యులను రాష్ట్ర వక్ఫ్ బోర్డుకు నియమించే నిబంధన చేయడం, వివాదాస్పద ఆస్తి వక్ఫ్‌కు చెందినదా... లేదా ప్రభుత్వానికి చెందినదా అని నిర్ణయించే అధికారాన్ని జిల్లా కలెక్టర్‌కు ఇవ్వడం, "వక్ఫ్ బై యూజర్" అనే భావనను తొలగించడం, చట్టం ప్రారంభమైన ఆరు నెలల్లోపు ప్రతి వక్ఫ్ ఆస్తిని కేంద్ర డేటాబేస్‌లో నమోదు చేయడం, ట్రిబ్యునల్ నిర్ణయం అంతిమం అనే నిబంధనను తొలగించడం వంటి ముఖ్యమైన మార్పులు ఇందులో ఉన్నాయి.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
గురువారం 3 ఏప్రిల్ 2025

# ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

## -ముఖ్యమైన కేసుల వివరాలపై ఆరా.... పలు రికార్డులు తనిఖీ.. -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా .

**ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు ట్రైన్ ఏప్రిల్ 02:**

నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా బుధవారం నాడు ఆత్మకూరు టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టేషన్ పరిసరాలు పరిశీలించి వివిధ కేసులలో పట్టుబడిన వాహనాల వివరాలపై ఆరా తీశారు. స్టేషన్ లోని రిసెప్షన్ నందు తేదీల వారీగా నమోదు చేసిన ఫిర్యాదుల వివరాలు, సమస్యల పరిష్కారం మొదలగు వాటికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం స్టేషన్ నందు నమోదైన కేసుల దర్యాప్తు, వివిధ న్యాయస్థానాల్లో ఉన్న ముఖ్యమైన కేసుల వివరాలు అడిగి తెలుసుకుని నేరస్తులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. రికార్డులు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో హిస్టరీ సీట్లు కలిగిన వ్యక్తులపై మరియు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలి. ఆత్మకూర్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో



ప్రజలకు సీసీ కెమెరాలపై వాటి ప్రయోజనాలపై అవగాహన కల్పించి సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.
ప్రజలు రోడ్డు ప్రమాదాలు సైబర్ నేరాల బారిన పడకుండా విస్తృత అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలియజేశారు.విజిబుల్ పోలీసింగ్ లో ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా ట్రాఫిక్



నియంతరణ చేస్తూ ఫ్రెండ్లీ పోలీసింగ్ పై అవగాహన కల్పించాలి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులపై సత్వరం స్పందించి ఫిర్యాదిదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి నిర్దిష్ట సమయంలో చట్ట పరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు ఆత్మకూరు సబ్ డివిజన్ డిఎస్పి రామంజి నాయక్ పాల్గొన్నారు.

# సార్ శ్రీశైల దర్శనంకు రండి

## -పార్లమెంట్ స్పీకర్ ఓంప్రకాష్ బిర్లాకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆహ్వానం.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఏప్రిల్ 02:**

ఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలో లోక్ సభ స్పీకర్ కార్యాలయంలో బుధవారం స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లాను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి మర్యాద పూర్వకంగా కలిశారు. భూకైలాసంగా పిలువబడుతూ , అస్టాదశ శక్తి పీఠం, జ్యోతిర్లింగ క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీశైల పుణ్య క్షేత్రంకు కుటుంబ సమేతంగా వచ్చి శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకోవాలని ఆహ్వానించారు. అనంతరం లోక్ సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లాకు శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల చిత్రపటం, లడ్డు ప్రసాదం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అందజేశారు.



శ్రీశైల పుణ్య క్షేత్రంకు రావాలని లోక్ సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా ను ఆహ్వానిస్తున్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

# ఫార్మర్ రిజిస్ట్రేషన్ 100 శాతం పూర్తి చేయాలి.



ఆంధ్ర ప్రగతి మహానంది ఏప్రిల్ 02:

ఫార్మర్ రిజిస్ట్రేషన్ 100 శాతం పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం తిమ్మాపురం సచివాలయంలో మండలంలోని 11 రైతు సేవా కేంద్రాల గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ పైన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రెండు రోజుల్లో ఫార్మర్ రిజిస్ట్రేషన్ 100 శాతం పూర్తి చేయాలన్నారు.రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ విధిగా సంబంధిత రైతు సేవ కేంద్రాల్లో చేపించుకోవాలన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేపించుకొని ఎడల వ్యవసాయ శాఖ ద్వారా వచ్చే సంక్షేమ పథకాలు అందవని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి , ఏఈఓ వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# నంద్యాలలో ప్రత్యేక క్యాన్సర్ పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయండి.

## -నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఏప్రిల్ 2:**



జిల్లా కేంద్రం నంద్యాలలో ప్రత్యేక క్యాన్సర్ పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయాలని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి. నడ్డాని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. బుధవారం ఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలో కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జె. పి. నడ్డాను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జె పి నడ్డాకు వినతి పత్రం ద్వారా ఆమె వివరిస్తూ నంద్యాల జిల్లా గడివేముల, కోలిమిగుండ్ల, పీపల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లుగా అభివృద్ధి చేయాలని, సున్నిపేంట హెచ్ సి ఈ, శ్రీశైలం ప్రాంతాల్లో డయాలిసిస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని , అలాగే నంద్యాల ప్రాంతంలో క్యాన్సర్ కేసులు పెరుగుతున్న దృశ్య నంద్యాలలో ప్రత్యేక క్యాన్సర్ పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, ఆత్మకూరు పట్టణంలో ట్యూబర్కులోసిస్ వ్యాధి నిర్ధారణ, చికిత్స కోసం ప్రత్యేక కేంద్రాన్ని స్థాపించాలని మంత్రి గారికి వినతి పత్రాన్ని అందజేశారు.

# జిల్లా కేంద్రంలో మాజీ సైనికులకు క్యాంటిన్ ఏర్పాటు చేయండి.



కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో సమావేశమైన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఏప్రిల్ 2

నంద్యాల జిల్లా కేంద్రంలో మాజీ సైనికుల కోసం కాంట్రిబ్యూటరీ హెల్త్ స్కీమ్, యూనిట్ రన్ క్యాంటిన్ ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం ఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ను నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు. నంద్యాల పార్లమెంటరీ నియోజక వర్గంలో పూర్వసైనికులు, వారి కుటుంబాల సంక్షేమాన్ని మెరుగుపరిచేందుకు ఎక్స్-సర్వీస్‌మెన్ కాంట్రిబ్యూటరీ హెల్త్ స్కీం పాలిక్లినిక్, యూనిట్ రన్ కాంటీన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, కేంద్ర రక్షణ శాఖ మంత్రి దృష్టికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తీసుకెళ్లడం జరిగిందని చెప్పారు.

# డోన్ కు ఒక న్యాయము.? నంద్యాలకు మరో న్యాయమా..?





**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 02:**

రైల్వే అధికారులకు కేంద్ర ప్రభుత్వానికి డోన్ నగర్ ప్రాంతంలో ఒక న్యాయము నంద్యాల ప్రాంతంలో ఒక న్యాయం ఉంటుందా ఇది ఎక్కడి ఘోరమైన అన్యాయం ప్రశ్నించే చేతగాని ఎంపీలు.
పైన ఉన్న ఫోటోలు డోన్ నగర్ ప్రాంతంలో ఓవర్ బ్రిడ్జి ఉన్న రైల్వే గేట్లు తెరిచి ఉంచారు నంద్యాలలో బొమ్మల సత్రం దగ్గర నూనేపల్లెలో మూసి వేసిన పరిస్థితి అందుకే ఇది ఎక్కడి న్యాయం అని ప్రశ్నించుచున్న నంద్యాల జిల్లా ఆవాజ్ కమిటీ కార్యదర్శి మస్తాన్వలి.
నూనె పల్లె లో గేటు మూసివేసిన ప్రక్కన ఉన్న దారిలో నుండి నూనెపల్లె ప్రజలు టౌన్ నుండి వచ్చిన వారు అలాగే కోయిలకుంట్ల ఆర్లగడ్డ నంద్యాల మండలం రైతు నగరం కాబోలు ఐలూరు కానాల సీతారామపురం గంగవరం గోపవరం ఇలా అనేక గ్రామాల నుండి ప్రజలు కోలుకుంట్ల జంక్షన్ లో దిగి నంద్యాలకు రైల్వే గేట్ నుండి పోయేవారు అటువంటి గేటును మూసివేయడం అలా ఇబ్బంది పడుతున్నారు రైల్వే అధికారులకు రైలు ఎక్కిన దిగిన ఖర్చులు ఉండవు జీతం వస్తుంది ఇబ్బంది ఉండదు కానీ ప్రజల బాధలు మాత్రం వారికి అర్థం కావు అందుకే డోన్ లో ఉన్న గేట్లు తెరిచారు. నంద్యాలలో ఉన్న గేట్లు మూసివేసినారు.కానీ డోన్ గుంతకల్ డివిజన్ అని నంద్యాల విజయవాడ డివిజన్ అని అధికారులు తెలియజేస్తారు. కానీ కేంద్ర ప్రభుత్వం అంతా ఒకటే ఒకవైపు ప్రధాని ఒకే దేశం ఒకే ఎన్నిక ఒకే రేషన్ కార్డు ఒకే ఓటు హక్కు అని చెప్తున్నారు రైల్వే గేట్ల దగ్గర ఎందుకు చెప్పడం లేదు అని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో ఉన్న ఎంపీ కూడా అదే పరిస్థితి ప్రస్తుతం ఎంపీ కూడా అదే పరిస్థితిలో ఉన్నారు. వీరందరూ కార్లలో తిరుగుతారు కావున సామాన్య రైతు కూలీ కార్మికులు చిన్న వ్యాపారుల ప్రజల బాధలు తెలియవు. ఇప్పటికైనా నిజాయితీగా రైల్వే అధికారులు గేట్లు తెరిచి ప్రజలకు మేలు చేయండి. నేడు అధికారుల యంత్రాంగము, నూనెపల్లెలో మరల సర్వే చేయాలని అలాగే మూలసాగరంలో అండర్ గ్రౌండ్ బ్రిడ్జికి సర్వే చేయాలని ప్లాన్ వేయుటకు వచ్చినట్లు ప్రజలు చూసి చీకొట్టే పరిస్థితి వచ్చారు. గతంలో వచ్చి ప్లాన్ వేసి అండర్ గ్రౌండ్ ఫ్రిడ్జి త్వరలో నిర్మాణం అయిపోతుంది అందరికి బాగుంటుంది అని అందరూ వైసిపి నాయకులు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చారు. వారికి తెలిసి తెలియ ని వారు చప్పట్లు కొట్టారు అప్పుడు మూల సాగరం అండర్ గ్రౌండ్ బ్రిడ్జి కి కావాల్సిన స్థలము ప్రజలు ఇవ్వరు రైల్వే స్థలం పోతుందని అక్కడ సర్వే చేయలేదు నేడు సర్వే చేస్తున్నారు. దీని ఏమంటారు అంటే పనీపాట లేని వానికి ఉన్న పనిని తుడుచుకున్న విధంగా ఉంటుంది ఇది నేటి కేంద్ర ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్య వైఖరికి అద్దం పట్టే విధంగా ఉన్నది అవునా.! కాదా.? ప్రస్తుతం ఎంపీ తెలియజే యండి అని ప్రశ్నించారు.గత ప్రభుత్వంలో చేసిన సర్వేలు వాటికి కేటాయించిన నిధులు ఇవన్నీ ఎక్కడ ఉన్నాయి



ఎంత ఖర్చు పెట్టారు ఎంత మిగులు ఉంది వాటితో బడ్జెట్ కేటాయింపులు ఇచ్చిన వాటిని కలుపుకొని రాష్ట్ర వాటా కలుపుకొని చేయవలసిన బాధ్యత రైల్వే అధికారులకు ఉంది ఆ పని చేయడం లేదు అని ఆరోపిస్తున్నాను.
మరియు ఏ ప్రభుత్వం వస్తే ఆ ప్రభుత్వం వారు రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న అంగళ్లను తొలగించాలి రోడ్డు విస్తరణ చేయాలి అంటారు మరల ఆ ప్రజలు చోటామోటా నాయకులు పట్టుకొని ఎమ్మెల్యే ఎంపీల దగ్గర పోతే కొద్దికాలం ఆగుతారు వారు మారిపోతే మరల మొదలుపెడతారు ఇది నంద్యాల రైల్వే స్టేషన్ దగ్గర జరుగుతున్న హై డ్రామా పేద ప్రజల పైన చిన్నయ్య అపరస్తులపైన డ్రామాలు చేయడం తగునా ఇదేనా సంపదల పెరగడం అంటే అని ప్రశ్నించిన ఆవాస్ జిల్లా కార్యదర్శి ఎస్ మస్తాన్వలి,
చివరిగా నూనె పల్లె గోమాత్రం గేట్లు తెరవండి మీరు నిజాయితీగా అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణం చేస్తామనుకుంటే ఎన్ని నిధులు కేటాయించినారు ఎప్పుడు ప్రారంభిస్తారు. ఎక్కడినుండి మొదలుపెడతారు ఎక్కడ ముగింపు చేస్తారు వివరాల్లో ఆ తీసుకున్న కాంట్రాక్టర్ వివరాలు నూనెపల్లి సెంటర్లో దండోరా వేసి చెప్పండి అలాగే మూల సాగరం వద్ద అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణం చేస్తామనుకుంటే ఎన్ని నిధులు కేటాయించినారు. ఎప్పుడు ప్రారంభిస్తారు ఎక్కడినుండి మొదలుపెడతారు ఎక్కడ ముగింపు చేస్తారు వివరాల్లో మూల సాగరంలో తెలియజేస్తూ అక్కడ ఇండ్లు కోల్పోతున్న వారికి నష్టపరిహారం ఎప్పుడు చెల్లిస్తారో తెలియజేయండి కేంద్రంలో కూటమి ప్రభుత్వ ఉన్నది రాష్ట్రంలో కూటమి ప్రభుత్వము ఉన్నది ఎంపీటీడీపీ వారే మంత్రి టిడిపి వారే ప్రజలకు ఏం చెప్తారో తెలియజేయండి అని డిమాండ్ చేసిన నంద్యాల జిల్లా ఆవాజ్ కమిటీ కార్యదర్శి ఎస్ మస్తాన్ వలి తెలిపారు.

# విశాఖలో ప్రేమోన్మాది దాడిలో తల్లి మృతి

## కూతరు పరిస్థితి విషమం..ఆస్పత్రిలో చికిత్స నిందితుడని గంటల్లోనే పట్టుకున పోలీసులు ఘటనపై సిఎం బాబు, మంత్రి అనిత దిగ్భ్రాంతి

విశాఖపట్టణం,ఏప్రిల్ 02 ఆంధ్ర ప్రగతి:

మధురవాడ పోలీస్‌స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. స్వయంకృషి నగర్‌లో ఓ అమ్మాయి, ఆమె తల్లిపై ప్రేమోన్మాది దాడి చేశాడు. ఈ ఘటనలో తల్లి మృతి చెందగా.. కుమార్తెకు తీవ్రగాయాలయ్యాయి. ప్రేమను నిరాకరించిందనే కోపంతో మధురవాడ స్వయంకృషి నగర్‌లో బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో యువతితో పాటు, ఆమె తల్లిపై ఓ వ్యక్తి కత్తితో అతి కిరాతకంగా దాడి చేసి పరారయ్యాడు. ఈ ఘటనలో తల్లి లక్ష్మి మృతిచెందారు. యువతి దివ్యకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. దాడి చేసిన యువకుడు నవీన్‌గా తెలుస్తోంది. బాధితురాలు డిగ్రీ చదువుకొని ఇంటి దగ్గర ఖాళీగా ఉందని సమాచారం. విషయం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని లక్ష్మి మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రేమ పేరుతో యువతిని నవీన్ అనే వ్యక్తి కొంత కాలంగా వేధింపులకు గురిచేశాడు. అయితే ప్రేమను నిరాకరించడంతో ఆమెను హత్య చేయాలని నిర్ణయించాడు. వెంటనే యువతి ఇంటికి వెళ్లిన



యువకుడు కత్తితో యువతితో పాటు ఆమె తల్లిపైనా దాడికి తెగబడ్డాడు. తీవ్రంగా గాయపడిన తల్లి లక్ష్మి అక్కడికక్కడే మృతి చెందగా.. యువతి తీవ్రంగా గాయపడింది. ప్రస్తుతం యువతి.. గాయత్రి ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. 48 గంటలు గడిస్తే గాని ఆమె పరిస్థితి ఎలా ఉంది అనేది చెప్పలేమని వైద్యులు చెప్పారు. అయితే ఈ ఘటనలో యువతి కూడా మరణించినట్లు వార్తలు రావడంతో దీనిపై ఏసీపీ అప్పలరాజు మాట్లాడుతూ.. యువతికి చికిత్స జరుగుతోందని చెప్పారు. అలాగే విషయం తెలిసిన వెంటనే పోలీసులు ఘటనాస్థలికి వెళ్లగా.. అప్పటికే నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చీ, డీసీపీ ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. తల్లీకూతుళ్లపై ప్రేమోన్మాది దాడితో స్వయంకృషి నగర్‌లో ఒక్కసారిగా అలజడి నెలకొంది. మరోవైపు మధురవాడ ప్రేమోన్మాది ఘటనపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చీతో ఫోన్‌లో మాట్లాడారు. బాధితురాలు దివ్య ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. దివ్యకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రేమోన్మాదిని త్వరగా గాలించి పట్టుకుని కఠినంగా శిక్షించాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. దివ్య తల్లి లక్ష్మి మృతిపై హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దర్యాప్తులో భాగంగా బృందాలుగా ఏర్పడిన పోలీసులు నవీన్ కోసం గాలింపు చేపట్టారు. నిందితుడిని శ్రీకాకుళం సమీపంలో అదుపులోకి తీసుకొని విశాఖ తరలిస్తున్నట్టు సీపీ శంఖబ్రత బాగ్చీ తెలిపారు. ఘటన జరిగిన కొన్ని గంటల్లోనే నిందితుడిని పోలీసులు పట్టుకున్నారు. ప్రేమోన్మాది ఘాతుకంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత యువతికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు.

# 340సి జాతీయ రహదారి నిర్మాణ పనులను పూర్తి చేస్తాం

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**పాములపాడుఆంధ్ర ప్రగతి జిల్లా ఏప్రిల్ 2:** ఎన్‌హెచ్ఏఐ చేపడుతున్న 340–సి జాతీయ రహదారుల నిర్మాణంలో తలెత్తిన భూ సేకరణ, ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించి పెండింగ్ లో ఉన్న రహదారి నిర్మాణ పనులు పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. బుధవారం పాములపాడు మండలం రుద్రవరం, జూటూరు గ్రామాల మీదుగా వెళ్లే 340సి జాతీయ రహదారుల పనులలో తలెత్తిన అడ్డంకులపై జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ లతో కలిసి రహదారి నిర్మాణ పనులు పూర్తయ్యేందుకు అడ్డంకిగా ఉన్న స్ట్రక్చర్లను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి సంబంధిత అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలిసిన మీడియా విలేకరులతో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ కర్నూలు నుండి ఆత్మకూరు 340–సి జాతీయ రహదారి నిర్మాణ పనులు వచ్చిన





అడ్డంకులను తొలగించి రహదారి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేస్తామన్నారు. పాములపాడు మండలం చెలిమెల్ల గ్రామ సమీపంలో రహదారి నిర్మాణ పనులకు అడ్డంకిగా ఉన్న 600 మీటర్ల పరిధిలో వున్న నిర్మాణాలు, ఇతర భూ సేకరణ సమస్యలను వెంటనే పరిష్కరించి రహదారి నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. జాతీయ రహదారుల పనులు పూర్తయితే ప్రధానంగా ప్రయాణికులకు, ఎగుమతి దిగుమతులకు సంబంధించి మార్కెటింగ్ రవాణా ఏర్పడి జిల్లా అభివృద్ధికి దోహదం పడుతుందన్నారు. రెండవ విడతలో ప్రారంభమయ్యే ఆత్మకూరు నుండి దోర్నాల వరకు చేపట్టే రహదారి పనులకు స్టేక్ హోల్డర్లతో సమావేశం నిర్వహించి సంబంధిత డిపిఆర్ లను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందన్నారు. ప్రతిపాదనలు మంజూరు అయ్యేలోగా మొదటి విడత జాతీయ రహదారి నిర్మాణ పనులు పూర్తి కావాలన్నారు. రహదారి నిర్మాణ పనులకు వేగవంతంగా పూర్తి అయ్యేందుకు భూ యజమానులు సహకరించారని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

# కొత్తూరు సుబ్బరాయుడు సన్నిధిలో దేవాదాయ శాఖ ఉప కమిషనర్ ప్రత్యేక పూజలు.



**ఆంధ్ర ప్రగతి పాణ్యం ఏప్రిల్ 02:** ప్రముఖశైవకేంద్రం పాణ్యం మండలం ఎస్ కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి సన్నిధిలో దేవాదాయ శాఖ జోనల్ అధికారి పిట్టం గురు ప్రసాద్ కుటుంబ సభ్యులతో సుబ్రహ్మణ్య స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎం రామకృష్ణ, ప్రధాన అర్చకులు సురేష్ శర్మ, కృష్ణయ్య మరియు సుబ్బారెడ్డిలు ఆలయ సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం సుబ్రహ్మణ్య స్వామికి మరియు నాగలింగేశ్వర స్వామికి అభిషేకం చేసిన అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శేష వస్త్రము, శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించిన అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.

# కర్నూలు - విజయవాడ మధ్య విమాన సర్వీసులు ప్రారంభించండి

## - పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును కోరిన రాష్ట్ర మంత్రి టి.జి భరత్

**కర్నూలు ,ఏప్రిల్ 02 ఆంధ్ర ప్రగతి:** కర్నూలు నుండి విజయవాడకు విమాన సర్వీసులు ప్రారంభించాలని పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును కోరినట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి కర్నూలు – విజయవాడ విమాన సౌకర్యంపై చర్చించినట్లు పేర్కొన్నారు. ఈ



విషయంపై సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నానని కేంద్ర మంత్రి తెలిపినట్లు టి.జి భరత్ చెప్పారు. త్వరలోనే దీనికి సంబంధించి అడుగులు పడే అవకాశం ఉందని చెప్పారన్నారు. కర్నూలు – విజయవాడ విమాన సౌకర్యం కల్పించేందుకు కేంద్ర మంత్రి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌లో పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇక్కడ అన్ని రకాల పరిశ్రమలు పెట్టేందుకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని ఆయన తెలిపారు. విమాన సర్వీసు కూడా అందుబాటులోకి వస్తే పారిశ్రామికవేత్తల రాకపోకలకు సౌకర్యంగా ఉంటుందన్నారు.

# క్లస్టర్ యూనివర్శిటీలో ప్రొఫెసర్ వి. ఉమా సమావేశం





**కర్నూలు,ఏప్రిల్ 02 ఆంధ్ర ప్రగతి::** ప్రఖ్యాత విద్యావేత్త, పద్మావతి మహిళా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ , క్లస్టర్ విశ్వవిద్యాలయ ఇంచార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. ఉమా బుధవారం క్లస్టర్ యూనివర్శిటీలో అధ్యాపక సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ వి. ఉమ మాట్లాడుతూ మంచి నాణ్యత గల పరిశోధన ప్రాముఖ్యతపై ప్రసంగించారు. "పరిశోధన మాత్రమే కాదు, అది సమాజానికి ఎంత ప్రాముఖ్యత ఉన్నదో తెలుసుకోవాలి," అని ఆమె తెలిపారు. సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావడానికి పరిశోధన, కొత్త కోర్సులు, పరిశోధనలు అవసరమని చెప్పారు. వివిధ శిక్షణా కార్యక్రమాలు, కోర్సుల పట్ల తన అభిప్రాయాలను తెలుపుతూ వాటి ద్వారా విద్యార్థులకు మరింత వ్యాపకమైన అవకాశాలు ఏర్పడుతాయని చెప్పారు.ప్రొఫెసర్ వి.ఉమా, విద్య, పరిశోధన, సమాజ సేవను ఒకటిగా ఉంచి, వాటి అనుసంధానం ద్వారా ఎలాంటి ప్రగతి సాధించవచ్చో స్పష్టం చేశారు. ఈ సమావేశంలో క్లస్టర్ యూనివర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్స్ డాక్టర్ వి వి ఎస్ కుమార్ , డాక్టర్ ఇందిరాశాంతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు మధ్యంతర భృతి ప్రకటించాలి




**కర్నూలు,ఏప్రిల్ 02 ఆంధ్ర ప్రగతి:** కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు పూర్తయినప్పటికీ ఉపాధ్యాయుల రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందారని జిల్లా ఫ్యాప్టో నాయకులు అన్నారు. బుధవారం జిల్లా ఫ్యాప్టో పిలుపుమేరకు ఉపాధ్యాయలు పెద్ద సంఖ్యలో కర్నూల్ కలెక్టరేట్ వద్దకు చేరుకొని నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఫ్యాప్టో జిల్లా చైర్మన్ సేవాలాల్ నాయక్, సురేష్ కుమార్ లు మాట్లాడుతూ గత ప్రభుత్వం అవలంబించిన విధానాలనే ప్రస్తుత ఉన్న కూటమి ప్రభుత్వం కూడా అవలంబిస్తుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి ఉపాధ్యాయులకు రావాల్సిన మధ్యంతర భృతి నీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. 12 వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.కారుణ్య నియామకాల కింద ఉద్యోగస్తుల పిల్లలకు వెంటనే ఉద్యోగ ప్రక్రియను మొదలుపెట్టి ఉద్యోగాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో మరింత ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# రెవెన్యూ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించండి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఏప్రిల్ 2:** ఫ్రీ హోల్డ్ భూములు, రీ సర్వే, 22ఏ, జాతీయ రహదారుల భూ సేకరణ తదితర రెవెన్యూకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ తో కలిసి ఆర్డీఓలు, మండల తాసిల్దారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ ఫ్రీ హోల్డ్ భూములు, రీ సర్వే, 22ఏ, జాతీయ రహదారుల భూ సేకరణ తదితర రెవెన్యూకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలన్నారు. ఫ్రీ హోల్డ్ భూములకు సంబంధించి కొత్తగా వస్తున్న అసైన్మెంట్ పై ఉత్తమ విఆర్ఓలు, సర్వేయర్లు, సంబంధిత సిబ్బందితో



జిల్లా, మండల స్థాయిలో వర్క్ షాప్స్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ రెన్యువబుల్ ప్రాజెక్ట్స్ లకు సంబంధించి పెండింగ్ ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. అదే విధంగా నేషనల్ హైవే, రైల్వేకు సంబంధించి పెండింగ్ లో భూ సేకరణ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. రానున్న రోజుల్లో లింక్ రికార్డులు కంప్యూటరీకరణ చేసే అవకాశం ఉందని అందుకు జిల్లా, మండల స్థాయిలోని అన్ని రికార్డు రూమ్లలో సిసి కెమెరాలు ఉండేలా చూడాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ప్రధాన కూడళ్లలో చలువ పందిళ్లు, త్రాగు నీరు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో త్రాగునీటికి ఇబ్బందికి లేకుండా చూడాలన్నారు. జిల్లాలో నిర్వహించే ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ కూడా ఈ–ఆఫీసులోనే జరిగేలా చూడాలన్నారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధికి చేసేందుకు ఇరిగేషన్, ఆర్ అండ్ బీ అధికారులను అనుసంధానం చేసుకొని చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా కుసుమ్, కంప్రెస్సెడ్ బయో గ్యాస్ ప్లాంట్ కు సంబంధించి పెండింగ్ లో ఉన్న స్థల సేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ మండల తహశీల్దార్లను ఆదేశించారు.వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పౌర సేవలను ప్రజలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ రాము నాయక్, ఎఓ రవి కుమార్, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లుకు టిడిపి ఎంపీలు వ్యతిరేకంగా ఓటు వేయాలి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 02:** ఎస్ డి పి ఐ పార్టీ ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో వక్ఫ్ వివరణ బిల్ ప్రవేశపెట్టడంతో వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ లో ఎస్ డి పి ఐ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన చేపట్టడం జరిగింది.వక్ఫ్ సవరణ బిల్లుతో ముస్లిం ల హక్కులకు భంగం వాటిల్లుతుందని, ఈ బిల్లును తక్షణమే బిజెపి ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి పి ఐ పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కలాం మాట్లాడుతూ, బిల్లును వెనక్కి తీసుకునే వరకు నిరసనలు కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు.ఎస్ డి పి ఐ పార్టీ నంద్యాల అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కరిముల్లా గారు మాట్లాడుతూ, "ఈ బిల్లు ముస్లిం వక్ఫ్ ఆస్తులపై ప్రభుత్వ నియంత్రణను పెంచేలా ఉంది. ఇది ముస్లిం సామాజిక, ఆర్థిక హక్కులకు గండికొడుతుంది. మేము దీన్ని వ్యతిరేకిస్తాం" అని పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వం నుండి ముస్లిం సమాజానికి కావలసింది రంజాన్ తోఫా, ఉలమాలకు మోజన్ లకు గౌరవ



వేతనాలు, మైనార్టీ లోన్లు , మైనారిటీ నాయకులకు పదవులు కాదు కావాల్సింది వక్ఫ్ సవరణ బిల్లుకు పార్లమెంటులో టిడిపి ఎంపీలు వ్యతిరేకంగా ఓటు వేయడం కావాలి. ఉమెన్స్ ఇండియా మూవ్మెంట్ నాయకురాలు పూల జారీన మాట్లాడుతూ, "మహిళల హక్కులను పరిరక్షించడానికి, ముస్లింల స్వతంత్రతను కాపాడటానికి ఈ బిల్లును వ్యతిరేకించడం అనివార్యం. మేము దీని కోసం నిరంతర పోరాటం చేస్తాము" అని తెలిపారు. టిడిపి ఎంపీలు ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయకుండా మద్దతు తెలిపితే మాత్రం మహిళలు దేశవ్యాప్తంగా ప్రతి రాష్ట్రంలో ప్రతి జిల్లాలో ప్రతి మండలంలో మరో షాహిన్ బాగ్ ఉద్యమాన్ని మొదలు పెడతామని హెచ్చరించారు.

ఎస్ డి పి ఐఅసెంబ్లీ నాయకులు ఫాజిల్ దేశాయ్ మాట్లాడతూ "ప్రభుత్వం ముస్లిం ల హక్కులను పరిరక్షించాలి. వక్ఫ్ బిల్లును రద్దు చేయకపోతే దేశవ్యాప్తంగా బిజెపి మరియు టిడిపికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాన్ని మరింత బలోపేతంగా ఆందోళనలు చేపడతాం" అని హెచ్చరించారు.

ఈ నిరసనలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉమెన్స్ ఇండియా మూవ్మెంట్ నాయకులు కార్యకర్తలు మరియు ముస్లిం సంఘాల ప్రతినిధులు, ముస్లిం యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రక్షణ రంగంలో పెండింగ్ ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేయండి..

## రాష్ట్ర మంత్రి టి.జి భరత్

## .. ఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను కలిసిన టి.జి భరత్

## .. ప్రాజెక్టుల పురోగతిపై చర్చించిన మంత్రి

**కర్నూలు,ఏప్రిల్ 02 ఆంధ్ర ప్రగతి:** ఆంధ్రప్రదేశ్‌లో రక్షణ రంగానికి సంబంధించిన ప్రాజెక్టుల పనులు చురుగ్గా కొనసాగించాలని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను.. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ కోరారు. ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసి ఏపీకి సంబంధించిన ప్రాజెక్టులపై ఆయన చర్చించారు. పెండింగ్ ప్రాజెక్టులు వేగవంతం చేయాలని కోరినట్లు మంత్రి తెలిపారు. రక్షణ రంగానికి సంబంధించిన ప్రాజెక్టుల ఏర్పాటు విషయంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కేంద్ర మంత్రిని కోరినట్లు తెలిపారు. పెండింగ్ ప్రాజెక్టులపై కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్



సానుకూలంగా స్పందించినట్లు టి.జి భరత్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తున్నారని ఇరువురి మధ్య చర్చ వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఎన్నో ఏళ్ల నుండి ఉన్న అనుబంధాన్ని కేంద్ర మంత్రి గుర్తుచేశారని చెప్పారు. ఇక ఏపీకి సంబంధించిన ప్రాజెక్టులపై పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటానని రాజ్ నాథ్ సింగ్ హామీ ఇచ్చినట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి అధికారులతో సమీక్షిస్తానని




రాజ్ నాథ్ సింగ్ చెప్పారన్నారు. ఏపీలో ఏ రంగంలోనైనా పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలు ఉన్నాయని టి.జి భరత్ అన్నారు. పెట్టుబడిదారులతో నిత్యం సమీక్షిస్తూ ప్రాజెక్టులకు సంబంధించిన అనుమతులు మంజూరు చేయడంతో పాటు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే యాదవుల అభ్యున్నతి

## యాదవ కార్పొరేషన్ కార్యక్రమంలో మంత్రులు





విజయవాడ,,ఏప్రిల్ 02 ఆంధ్ర ప్రగతి:

మా ప్రభుత్వంతోనే యాదవుల ఉన్నతి సాధ్యమని మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, సవిత, కొలుసు పార్థసారధి, రాంప్రసాద్ రెడ్డి స్పష్టంచేశారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నర్సింహాయాదవ్ సహా డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొలుసు పార్థసారధి, రాంప్రసాద్ రెడ్డితో కలిసి మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. ముందుగా అచ్చెన్నాయుడు.. యాదవ కార్పొరేషన్ పాలక వర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయపన మాట్లాడుతూ, అన్న ఎన్టీఆర్ రాకతోనే బీసీలకు రాజకీయ స్వాతంత్యం లభించిందన్నారు. వెనుబడిన కులాలకు సీఎం చంద్రబాబునాయుడు మరింత ప్రాధాన్యమిస్తున్నారన్నారు. అటు రాజకీయంగా, ఇటు- సామాజికంగా బీసీలకు గుర్తింపు తీసుకొస్తున్నారన్నారు. యాదవ కార్పొరేషన్ చైర్మన్ గా గొల్ల నర్సింహయాదవ్ ఎంపిక సరైనదన్నారు. ఆయనెప్పుడూ పసుపు చొక్కాతోనే కనిపిస్తారన్నారు. సీఎం చంద్రబాబునాయుడికి అత్యంత సన్నిహితుడు నర్సింహయాదవ్ అని చెప్పారు. యాదవులకు రాజకీయంగా, ఆర్థికంగా టీడీపీ ప్రభుత్వాలతోనే సాధ్యమని మంత్రి సవిత తెలిపారు. ప్రస్తుత కేబినెట్ లో 8 మంది బీసీలను మంత్రులుగా సీఎం చంద్రబాబు అవకాశమిచ్చారన్నారు. వారిలో సత్యకుమార్ యాదవ్, కొలుసు పార్థసారధి యాదవ సామాజిక వర్గానికే చెందినవారన్నారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలను పల్లా శ్రీనివాస యాదవ్ కు అప్పగించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగానూ యాదవ సామాజిక వర్గానికి చెందిన విజయానంద్ ను నియమించారన్నారు. యాదవులకు గొర్రెలు, మేకలు, గోవుల యూనిట్లు- అందజేయడానికి స్వయం ఉపాధి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. యాదవులను వ్యాపారులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో సీఎం చంద్రబాబునాయుడు ప్రణాళికలు రూపొందించారన్నారు. ఊరిలోనే ఉండి పశువుల మేత ఆర్థికంగా లబ్ధి కలిగేలా పశుగ్రాసం సాగుతో పాటు- పశువుల ధాణా కూడా అందజేసేలా చర్యలు తీసుంటు-న్నట్లు- మంత్రి సవిత వివరించారు. యాదవ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన నర్సింహా యాదవ్ కు మంత్రి సవిత శుభాకాంక్షలు తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడితోనే బీసీలకు న్యాయం జరుగుతోందని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. జగన్ అయిదేళ్ల పాలనలో వెనుకబడిన వర్గాలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కార్పొరేషన్ల పాలక వర్గాలకు నిధులు లేవు సరికదా...కూర్చీలు కూడా సమకూర్చలేదన్నారు. బీసీలను కేవలం ఓటు- బ్యాంకుగానే జగన్ చూశారని మండిపడ్డారు. మరో మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, టీ-డీపీలో కష్టపడే వారికి ప్రాధాన్యముంటు-ందని మరోసారి నిరూపితమైందన్నారు. టీ-డీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, టీ-డీపీకి బీసీలు ఎప్పుడూ బ్యాక్ బోన్ గానే ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కొనకళ్ల నారాయణరావు, వీరంకి గురుమూర్తి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ కూటమి నాయకులు, రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు చెందిన యాదవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్రాలో ఎక్కడా అవినీతి లేదు

## ఎన్ని కేసులు పెట్టుకున్నా భయపడేది లేదు

## అరెస్ట్ చేసి సంబరాలు చేసుకోవడమే మీ లక్ష్యమా

## మాజీమంత్రి ఆర్కె రోజా ఘాటు వ్యాఖ్యలు




అమరావతి,,ఏప్రిల్ 02 ఆంధ్ర ప్రగతి: ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తారన్న భయంతో కేసులు పెడుతున్నారని వైసిపి నేత మాజీ మంత్రి ఆర్కే రోజా విమర్శించారు. తప్పు చేసినట్లు ఆధారాలు ఉంటే కేసులు పెట్టండి. మీరు ఎన్ని కేసులు పెట్టినా మేము సిద్ధంగా ఉన్నాం అని సవాల్ చేశారు.. ఆడుదాం ఆంధ్రాలో అవినీతి జరగలేదు. నిబంధనల ప్రకారం ఆడుదాం ఆంధ్రా నిర్వహించాం.. శాప్ చైర్మన్ కు, స్పోర్ట్స్ మినిస్టర్ కు ఏమి సంబంధం లేదని స్పష్టం చేవారు. అసెంబ్లీలో, మండలిలో ఆడుదాం ఆంధ్రాలో ఏ అవినీతి జరగలేదని నివేదిక ఇచ్చారు. రోజాను, కొడాలి నాని, అంబటి రాంబాబు, పేర్ని నానినీ అరెస్టు చేసి సంబరాలు చేసుకోవాలని చూస్తున్నారు.. మేం భయపడబోం అని అన్నారు..ఈ మేరకు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై రోజా.. ఘాటు వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు, లోకేష్ కుటుంబాలను బంగారుమయం చేసుకుంటారేమో.. కానీ, పేద ప్రజలకు చేసేదేమీ లేదన్నారు.. చంద్రబాబు మీటింగులకు వచ్చిన జనం మధ్యలోనే వెళ్లిపోతున్నారు.. ఇక, పవన్ కల్యాణ్ ఎక్కడ నిద్రపోతున్నారో అర్థం కావటం లేదని ఎద్దేవా చేశారు. మొన్న వీళ్ల వెకిలి డ్యాన్సులకు పడిపడి నవ్వారు.. తిరుమలలో విచ్చలవిడిగా మద్యం అమ్ముతున్నా ఈ సనాతన యోధుడు ప్రశ్నించటం లేదు.. తిరుమలలో జరిగిన అన్యాయాలు ప్రశ్నించే బాధ్యత మీకు లేదా..? వక్ఫ్ బిల్లుపై వీరు చేస్తున్న వ్యవహారాన్ని రాష్ట్రంలో ఉన్న ముస్లింలు మొత్తం చూస్తున్నారు.. అసలు, బీజేపీకి భయపడి పవన్ కల్యాణ్ ఎక్కడా ఇఫ్తార్ లో కూడా పాల్గొనలేదన్నారు.. వైసీపీలో గట్టిగా మాట్లాడే వారిని టార్గెట్ చేస్తున్న కూటమి ప్రభుత్వం.. ప్రశ్నించే గొంతులను అక్రమ కేసులతో భయపెట్టాలని చేస్తున్నారు.. రాబోయే రోజుల్లో వాళ్ళ నేతలు కూడా చూస్తారని హెచ్చరించారు.. ఇంతవరకు ఆడుదాం ఆంధ్రపై కేసులు బుక్ అవ్వలేదు.. అసెంబ్లీలో ఇప్పటికే అన్నీ విషయాలు స్పష్టంగా చెప్పాం.. ఈ వ్యవహారంలో నాకు, బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ఏం సంబంధం లేదన్నారు. లోపల ఒక మాట, బయట ఒక మాట మాట్లాడుతున్నారు.. అంతా పారదర్శకంగా జరిగింది.. రోజాని అరెస్ట్ చేసి సంబరాలు చేసుకోవాలనే ఆశ ఉంది.. కొడాలి నాని, పేర్ని నాని, అంబటి రాంబాబును అరెస్ట్ చేయించాలనే ఆలోచన తప్ప మరొకటి లేదన్నారు. మాజీ మంత్రుల అరెస్టులు, వరుసగా నమోదవుతున్న కేసులపై స్పందించిన రోజా.. వైసీపీలో బలమైన నాయకత్వాన్ని తొక్కడానికి వాళ్ల నోట్లు నొక్కడానికి కేసులు పెడుతున్నారని రోజా మండిపడ్డారు.

# ఎంబీసీ కులాల అభివృద్ధికి బాబు కృషి

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



అమరావతి,,ఏప్రిల్ 02 ఆంధ్ర ప్రగతి: రాష్ట్రంలో ఎంబీసీ కులాల అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు చిత్తశుద్ధితో ఉన్నారని, ఇళ్ల స్థలాలతో పాటు ఆధార్ కార్డులు, గుర్తింపు కార్డులు అందజేస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఎంబీసీలకు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చనున్నట్లు- తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఎంబీసీ కుల సంఘాల నాయకులతో మంత్రి సవిత భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆమె ఆ కులాల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, కూటమి విజయంలో ఎంబీసీ కులాలు ముఖ్యపాత్ర పోషించాయన్నారు. సంచార జాతులను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చేయాలన్నదే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. సమావేశంలో తన దృష్టికి తీసుకొచ్చిన ప్రతి అంశాన్నీ సీఎం చంద్రబాబుకు వివరిస్తానన్నారు. ఎంబీసీ సమస్యలపై సీఎం చంద్రబాబుకు పూర్తి అవగాహన ఉందన్నారు. గత ఎన్నికల సమయంలో సంచార జాతులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని స్పష్టంచేశారు. సంచార జాతులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తామన్నారు. ఇళ్ల స్థలాలతో పాటు ఆధార్ కార్డులు, గుర్తింపు కార్డులు మంజూరు చేస్తామన్నారు. కుల ధ్రువీకరణ పత్రాల జారీలో ఉన్న ఇబ్బందులను తొలగిస్తామన్నారు. కళాకారులకు పెన్షన్ల మంజూరు విషయమై సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు- తెలిపారు. సంచార జాతుల పిల్లలకు రెసిడెన్షియల్ స్కూళ్లో అడ్మిషన్లు కల్పిస్తామన్నారు. ఆదరణ పథకంలో భాగంగా సంచార జాతులకు అవసరమైన పరికరాలు సమకూర్చుతామన్నారు. రాష్ట్రంలో బెగ్గింగ్ అనే మాటే వినబడకూడదని సీఎం చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారని మంత్రి సవిత తెలిపారు. అందుకోసమే ఎంబీసీకి చెందిన సంచార జాతులతో స్వయం ఉపాధి పథకాల్లో భాగంగా యూనిట్లు- ఏర్పాటు- చేయనున్నట్లు- తెలిపారు. ప్రతి ఇంటి నుంచి ఒకరిని వ్యాపారవేత్తగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టు-కున్నారన్నారు. 2014-19 మధ్య బ్యాంకులతో సంబంధం లేకుండా 90 శాతం సబ్సిడీతో సంచార జాతులకు సీఎం చంద్రబాబునాయుడు రూ.30 వేల మేర ఆర్థిక చేయూత అందించారన్నారు. అదే మాదిరిగా ఎంబీసీలకు కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా అందజేయనుందన్నారు. గతంలో కంటే అదనంగా ఆర్థిక సాయమందించేలా చర్యలు తీసుకుంటు-న్నామన్నారు. నిరక్షరాస్యత కారణంగానే సంచార జాతులు అభివృద్ధిని నోచుకోలేకపోతున్నాయని మంత్రి సవిత ఆవేదన వ్యక్తంచేశారు. సంచార జాతుల వారు తమ పిల్లలను విద్యకు దూరం చేయొద్దని సూచించారు. విద్యతోనే ఆర్థికంగా, సామాజికంగా గుర్తింపు లభిస్తుందన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా పిల్లలను బడులకు పంపాలని, సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి లోకేశ్ అండగా నిలుస్తారని భరోసా ఇచ్చారు. రెసిడెన్షియల్ స్కూళ్లో సంచార జాతుల పిల్లలకు నేరుగా అడ్మిషన్లు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇదే విషయమై మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు- తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల మాదిరిగా విద్యా సంస్థల్లో రాయితీపై సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళతానన్నారు. అర్హులైన సంచార జాతుల విద్యార్థులకు విదేశీ విద్యా పథకం కింద అవకాశం కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎంబీసీ నాయకులు మాట్లాడుతూ, గత టీ-డీపీ ప్రభుత్వ హయాంలోనే తమకు న్యాయం జరిగిందని, మరోసారి సీఎం చంద్బరాబునాయుడు అధికారంలోకి రావడంతో, తమ బతుకులకు భరోసా లభించిందని ఆశాభావం వ్యక్తంచేశారు. అనంతరం మంత్రి సవితను ఎంబీసీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ,
డైరెక్టర్ మల్లికార్జున, కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కాకాణి కోసం పోలీసుల వేట

## హైదరాబాద్‌కు ఎపి పోలీసుల రాక

## బంధువులకు నోటీసులు ఇచ్చి తిరుగు పయనం



అమరావతి,,ఏప్రిల్ 02 ఆంధ్ర ప్రగతి:
మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధ రెడ్డి కోసం పోలీసుల వేట కొనసాగుతోంది. తాజాగా హైదరాబాద్‌లోని కాకాణి గోవర్ధన్ రెడ్డి ఇంటికి ఏపీ పోలీసులు వెళ్లారు. కాకాణిపై అక్రమ మైనింగ్ కేసుతో పాటు- ఎస్సీ ఎస్టీ కేసు కూడా నమోదు అయ్యింది. ఇప్పటికే విచారణకు రావాలంటూ కాకాణికి రెండు సార్లు నోటీ-సులు ఇచ్చారు. అయినప్పటికీ విచారణకు మాజీ మంత్రి దుమ్మా కొట్టారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లోని కాకాణి ఇంటికి ఏపీ పోలీసులు వెళ్లడం ప్రాధాన్యత సంతరించుకుంది. అక్రమమైనింగ్‌కు సంబంధించి రెండు సార్లు కాకాణికి పోలీసులు నోటీ-సులు ఇచ్చారు. నిన్న (మంగళవారం) మాజీ మంత్రి విచారణకు రావాల్సి ఉంది. అయితే నిన్నటి విచారణకు కాకాణి గైర్హాజరయ్యారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లో ఉన్నట్లు తెలుసుకున్న ఏపీ పోలీసులు అక్కడకు చేరుకున్నారు. హైదరాబాద్‌లో కాకాణికి మూడు నివాసాలు ఉన్నాయి. ఎస్ఆర్‌నగర్‌లోని నివాసానికి నెల్లూరు జిల్లా కావలి సీఐతో పాటు మనుబోలు ఎస్ఐ, సిబ్బంది వచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు నెల్లూరు పోలీసులు కాకాణిని కలుసుకునేందుకు ప్రయత్నించినప్పటికీ ఆయన తప్పించుకుని తిరుగుతున్నట్లు తెలుస్తోంది.పోలీసులు నోటీసులు ఇచ్చేందుకు రాగా.. తప్పించుకుని తిరుగుతున్నట్లు- తెలుస్తోంది. వివిధ రకాలుగా పోలీసులు ఆయన తప్పుదోపట్టిస్తున్నట్లు సమాచారం. దీంతో ఆయన బంధువులకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఏ సమయానికి విచారణకు రావాలి అన్న అంశాలను అందులో స్పష్టంగా చెప్పారు. అక్రమైనింగ్ కేసు.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ- కేసులో ముందస్తు బెయిల్ కోసం కాకాణి ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.పోలీసులకు సహకరిస్తానని చెబుతూనూ పలుమార్లు విచారణకు కాకాణి దుమ్మా కొట్టారు. ఆయన మొబైల్ సిగ్నల్ ఆధారంగా కాకాణి ఎక్కడున్నారో తెలుసుకుని అక్కడికెళ్లి నోటీసు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు పోలీసులు. .

# కొడాలి నానికి ముంబయిలో హార్ట్ సర్జరీ పూర్తి

అమరావతి,,ఏప్రిల్ 02 ఆంధ్ర ప్రగతి:
మాజీ మంత్రి కొడాలి నాని ముంబయిలోని ఏషియన్ హార్ట్ హాస్పిటల్‌లో గుండె సంబంధిత శస్త్రచికిత్స విజయవంతంగా జరిగింది. ప్రస్తుతం కొడాలి నాని ఆరోగ్యంగా ఉన్నారని, కుటుంబ సభ్యులతో మాట్లాడిన తర్వాత ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారని తెలుస్తోంది. వైద్యుల పర్యవేక్షణలో ఆయన మరో మూడు రోజుల పాటు ఆసుపత్రిలో ఉండనున్నారు.
గత వారం రోజులుగా కొడాలి నాని గ్యాస్ట్రిక్ సమస్యతో బాధపడుతూ హైదరాబాదు గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందారు. అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆయనకు గుండె సంబంధిత సమస్యలు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. మూడు వాల్వ్ లో సమస్యలు ఉన్నాయని నిర్ధారించడంతో, స్టంట్ లేదా బైపాస్ సర్జరీ చేయాలని వైద్యులు సూచించారు. దీంతో కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స కోసం ఆయనను ముంబయికి తరలించారు. ఈ క్రమంలోనే ఆయనకు ఈరోజు ముంబయి ఏషియన్ హార్ట్ హాస్పిటల్‌లో శస్త్రచికిత్స జరిగింది. ప్రముఖ కార్డియాక్ సర్జన్ డాక్టర్ రమాకాంత్ పాండా నేతృత్వంలోని వైద్య బృందం దాదాపు 10 గంటల పాటు శ్రమించి ఈ శస్త్రచికిత్సను పూర్తి చేసింది.

# టీటీడీపై సమీక్ష చేసిన సీఎం చంద్రబాబు...



అమరావతి,,ఏప్రిల్ 02 ఆంధ్ర ప్రగతి:
తిరుమల,తిరుపతి దేవస్థానంపై సీఎం చంద్రబాబు నాయుడు బుధవారం సచివాయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యాలు మెరుగుపరిచేందుకు గత 9 నెలల కాలంలో తీసుకున్న చర్యలపై టీటీడీ ప్రజెంటేషన్ ఇచ్చింది. పెరుగుతున్న భక్తుల రద్దీ నేపథ్యంలో భవిష్యత్‌లో చేపట్టే చర్యలపై టీటీడీ పెద్దలతో సీఎం సమీక్ష జరిపారు. టీటీడీ దర్శనాలు, వసతితో పాటు వివిధ సేవలపై భక్తుల నుంచి సేకరించిన అభిప్రాయాలపైనా చర్చించారు. బ్రహ్మోత్సవాలు,రథసప్తమి, వైకుంఠ ఏకాదశి వంటి ప్రత్యేక సమాయాలతో పాటు...సాధారణ రోజుల్లో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు,వారి అభిప్రాయాలపైనా చర్చకు వచ్చింది. ఈ సమావేశానికి దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామ్ నారాయణ రెడ్డి,టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు,ఈఓ జె.శ్యామలరావు,అడిషనల్ ఈఓ వెంకయ్య చౌదరి,చీఫ్ విజిలెన్స్ అధికారి,తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు,టీటీడీ అధికారులు పాల్గొన్నారు.

# ఎపి అభివృద్ధికి కట్టుబడి ఉన్న బిజెపి

## ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన సోము వీర్రాజు




అమరావతి,,ఏప్రిల్ 02 ఆంధ్ర ప్రగతి: టీడీపీ - జనసేన - బీజేపీ ఒకే ఆలోచనతో ఉన్నాయని, అది ఆంధప్రదేశ్ అభివృద్ధి అని భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు. అన్నారు. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన ఆయన.. శాసన మండలిలో ప్రమాణ స్వీకారం చేశారు.. సోము వీర్రాజు చేతమండలి చైర్మన్ మోషేన్ రాజు ప్రమాణం చేయించారు. అలాగే ఇతర ఎమ్మెల్సీలు కూడా ప్రమాణం చేశారు. వీరికి మండలి నిబంధనలకు సంబంధించిన పుస్తకాలను అందించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన సోము వీర్రాజు.. కీలక వ్యాఖ్యలు చేశారు.. ఏపీ ముఖచిత్రాన్ని అభివృద్ధి రూపంలో మార్చాలని సీఎం చంద్రబాబు సంకల్పంతో ఉన్నారని తెలిపారు.. అమరావతిలో రాజధాని అభివృద్ధి చేస్తున్నారు.. ఆంధ్రప్రదేశ్, అమరావతి అభివృద్ధికి కేంద్ర సహకారం కూడా ఉంటు-దన్నారు.. ఆంధ్రప్రదేశ్ లో హైదరాబాద్ లాంటి నగరం నిర్మాణం జరుగుతోంది.. ప్రధాని నరేంద్ర మోడీ అన్ని రకాలుగా సహకరిస్తున్నారని వెల్లడించారు. అన్ని అంశాల్లో ఏపీకి సహాయం అందుతోంది.. స్వర్ణాంధ్ర ఏర్పాటు లక్ష్యంగా కూటమి ముందుకు వెళ్తోందన్నారు.. ఇక, టీడీపీ, జనసేన, బీజేపీ ఒకే ఆలోచనతో ఉన్నాయి.. రాష్ట్రం అభివృద్ధే అజెండాగా పనిచేస్తున్నామని తెలిపారు.. మరోవైపు సీఎం చంద్రబాబు సూపర్ సిక్స్ అమలు చేస్తున్నారు.. సూపర్ సిక్స్ చూసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భయపడటం లేదు.. కానీ, సూపర్ సిక్స్ అమలు చూసి ప్రతిపక్షం భయపడుతోందని వ్యాఖ్యానించారు బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు..

# సర్దార్ సర్వాయి పాపన్న ధీరత్వానికి ప్రతీక : కేటీఆర్



హైదరాబాద్: ,ఏప్రిల్ 02 ఆంధ్ర ప్రగతి: తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా కేటీఆర్ నివాళులర్పించారు. రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి ఎనలేనిది అని కొనియాడారు. సర్వాయి పాపన్న గొప్పతనాన్ని చాటడానికి ప్రతి ఏటా వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని అప్పటి కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని కేటీఆర్ గుర్తు చేశారు. ఆ పోరాటయోధుడి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాను అని పేర్కొన్నారు. జోహార్ సర్వాయి పాపన్న! అని కేటీఆర్ నినదించారు.

# ముగిసిన పదో తరగతి పరీక్షలు



హైదరాబాద్:,ఏప్రిల్ 02 ఆంధ్ర ప్రగతి: విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు బుధవారంతో ముగిశాయి.టెన్త్ పరీక్షల కోసం 5,09,403 మంది రిజిస్టర్ చేసుకోగా.. మొత్తం 2,650 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 2 వరకు న్విహించిన ఈ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. నేడు సోషల్ స్టడీస్ పరీక్షతో పది పరీక్షలు ముగియడంతో విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. కాగా, పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు ఈ నెల చివరివారంలో విడుదలకానున్నాయి. ఓరియంటల్ సైన్స్‌కు సంబంధించిన రెండు పరీక్షలు ఈ నెల 3, 4 తేదీల్లో జరుగుతాయి. వాటికి కొద్ది మంది మాత్రమే హాజరవుతారని అధికారులు తెలిపారు.

# మెట్రో ప్రయాణికులకు గుడ్‌న్యూస్

## సమయాన్ని పొడిగించిన యాజమాన్యం



హైదరాబాద్: ,ఏప్రిల్ 02 ఆంధ్ర ప్రగతి: : హైదరాబాద్ నగరవాసులకు మెట్రో సేవలు ఎంతో కీలకంగా మారాయి. ఎందుకంటే నగరంలో ఏ ప్రదేశానికి వెళ్లాలన్నా ట్రాఫిక్ సమస్య వల్ల చాలా సమయం పడుతుంది. అదే మెట్రోలో వెళితే.. నిమిషాల్లో వెళ్లవచ్చు. అందుకే చాలామంది మెట్రోలోనే ప్రయాణాలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో మెట్రో సేవల సమయాన్ని పొడిగించాలని ఎప్పటి నుంచే డిమాండ్ చేస్తున్నారు. మన భాగ్యనగరంలో తక్కువ కాలంలోనే పాపులర్‌గా మారిన మెట్రో రైలు సర్వీసులు విషయంలోనూ అనేక మంది ప్రయాణికులు రాత్రి 12 గంటల వరకు సేవలు సేవలు అందుబాటులో ఉండాలని కోరుతున్నారు. ఎట్టకేలకు అది నెరవేరింది. ప్యాసింజర్లకు అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పింది హైదరాబాద్ మెట్రో. మెట్రో రైల్ సమయం పొడిగించారు. పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని మెట్రో రైల్ సమయాన్ని పొడిగించారు హైదరాబాద్ మెట్రో అధికారులు. మారిన టైమింగ్స్ ప్రకారం.. ఇక మీదట సోమవారం నుంచి శుక్రవారం వరకు.. ఆయా టెర్మినల్ స్టేషన్స్ నుంచి ఉదయం 6 గంటలకు మొదటి మెట్రో రైలు ప్రారంభం అవుతుంది. అప్పటి నుంచి రాత్రి 11 గంటల 45 నిమిషాల దాకా రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. శనివారం నాడు ఆయా టెర్మినల్ మెట్రో స్టేషన్ నుంచి ఉదయం 6 గంటలకు తొలి మెట్రో స్టార్ట్ అవుతుంది. రాత్రి 11 గంటల వరకు రైళ్ల సేవలు అందుబాటులో ఉంటాయి. ఇక నుంచి ఆదివారం నాడు ఉదయం 7 గంటలకు ఆయా టెర్మినల్ స్టేషన్ నుంచి ఫస్ట్ మెట్రో రైలు మొదలవుతుంది. సండే కూడా రాత్రి 11 గంటల వరకే రైళ్ల రాకపోకలు ఉంటాయి.

........................................................

# ఉద్రిక్తంగా హెచ్‌సీయూ ప్రాంతాలు

## విద్యార్థులను చితకబాదిన పోలీసులు



హైదరాబాద్:,ఏప్రిల్ 02 ఆంధ్ర ప్రగతి: హెచ్‌సీయూ భూములను కాపాడుకోవడం కోసం రేవంత్ రెడ్డి సర్కార్‌పై హెచ్‌సీయూ విద్యార్థులు పోరుబాట కొనసాగిస్తూనే ఉన్నారు. జీవ వైవిధ్యాన్ని కాపాడాలంటూ నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇక బుధవారం ఉదయమే హెచ్‌సీయూ క్యాంపస్‌ను వేలాది మంది పోలీసులు చుట్టుముట్టారు. క్యాంపస్ చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేశారు. యూనివర్సిటీ లోపలికి బయటి వ్యక్తులను రానివ్వకుండా, విద్యార్థులను బయటకు రానివ్వకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బుధవారం ఉదయం హెచ్‌సీయూ క్యాంపస్‌లో ప్రొఫెసర్లు, విద్యార్థులు నిరసన చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రొఫెసర్లు, విద్యార్థులపై పోలీసులు లాఠీలు ఝుళిపించారు. దొరికిన విద్యార్థులను దొరికినట్లు లాఠీలతో చితకబాదారు. పోలీసుల తీరుపై ప్రొఫెసర్లు విద్యార్థులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రేవంత్ సర్కార్‌కు వ్యతిరేకంగా నినదిస్తూ, పోలీస్ జులుం నశించాలని నినాదాలు చేశారు. దీంతో హెచ్‌సీయూ క్యాంపస్‌లో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.

# అమీన్‌పూర్ పిల్లల మృతి కేసును ఛేదించిన పోలీసులు

**వివాహేతర మోజులో పడి పిల్లలు, భర్తను చంపాలని కుట్ర**

**పెరుగు అన్నం తినకపోవడంతో బయటపడ్డ భర్త**

**విచారణలో విస్తుపోయే నిజాలు**



హైదరాబాద్:,ఏప్రిల్ 02 ఆంధ్ర ప్రగతి: వివాహేతర సంబంధాల కోసమే ఎంతకైనా తెగిస్తున్నారు. కట్టుకున్న భర్త, కన్న పిల్లలను సైతం చంపటానికి వెనుకాడటం లేదు. ఈ నేపథ్యంలోనే అమీన్‌పూర్ పిల్లల మృతి కేసును పోలీసులు ఛేధించారు. ముగ్గురు పిల్లల మృతి కేసులో తల్లే విలన్ అని గుర్తించారు. విషం పెట్టి కడుపున పుట్టిన ముగ్గురు పిల్లలను తల్లే పాశవికంగా అంతమొందించినట్లు తేల్చారు. వివాహేతర సంబంధం మోజులో ముగ్గురు పిల్లలను హత్య చేసిందని నిర్ధారించారు. గత నెల 27న పిల్లలకు పెరుగన్నంలో విషం పెట్టిందని.. తాను కూడా భోజనం చేసి అస్వస్థతకు గురైనట్టు నాటకం ఆడిందని పోలీసులు తేల్చారు. విచారణలో నిజం బయటపడటంతో తల్లి రజితను అరెస్ట్ చేశారు. భర్తను కూడా చంపాలని ఆమె డిసైడయ్యింది. అయితే అతను పెరుగన్నం తినకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. హైదరాబాద్ శివారు అమీన్‌పూర్‌లో జరిగిన ఈ ఘటన చాలా సంచలనం సృష్టించింది. ముందుగా భర్తను అనుమానించారు పోలీసులు. లోతైన దర్యాప్తు తర్వాత భార్య రజిత బాగోతం బయటపడింది. కొన్నాళ్ల క్రితం రజిత టెన్త్ క్లాస్‌మేట్స్ గెట్ టుగెదర్‌కు వెళ్లింది. అక్కడ ఓ స్నేహితుడితో పరిచయం వివాహేతర సంబంధానికి దారి తీసింది. ఈ సంబంధానికి పిల్లలు అడ్డొస్తున్నారనే కారణంతో వాళ్లను చంపాలని ప్లాన్ చేసింది. ఫిబ్రవరి 27 శుక్రవారం రాత్రి పిల్లలకు పెరుగన్నంలో విషం పెట్టి తినిపించింది. భర్త చెన్నయ్య ఆరోజు పెరుగు తినకుండా భోజనం ముగించాడు. తర్వాత వాటర్ ట్యాంకర్ డ్రైవింగ్ పనిపై బయటకు వెళ్లిపోయాడు. తిరిగొచ్చాక చూస్తే పిల్లలు విగతజీవులుగా పడి ఉన్నారు. ముగ్గురు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. 12 ఏళ్ల సాయికృష్ణ, 10 ఏళ్ల మధు ప్రియ, 8 ఏళ్ల గౌతమ్ మృతితో తీవ్ర విషాదం నెలకొంది. ఎందుకిలా జరిగిందో తనకు తెలియదని, తాను కూడా తీవ్ర అస్వస్థతకు గురయ్యానని రజిత చెప్పడంతో ఆమెను ఆస్పత్రిలో చేర్పించాడు భర్త. చివరికి విచారణలో ప్రియుడితో కలిసి రజిత చేసిన ఘోరం



బయటపడింది. రజితతోపాటు ఆమె ప్రియుడూ ఇప్పుడు పోలీసుల అదుపులో ఉన్నారు. వివాహేతర సంబంధం మోజులో పడి కడుపున పుట్టిన బిడ్డలను చంపుకోవటంపై స్థానికులు మండిపడుతున్నారు. ఆమెకు కఠిన శిక్ష వేయాలని కోరుతున్నారు.

# నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు చెప్పలేమా?

**నాలుగేళ్లు స్పీకర్ నిర్ణయం తీసుకోకపోతే కోర్టులు చూస్తూ ఉండాల్సిందేనా?**

**రాజ్యాంగ సంరక్షణ కోర్టుల విధి కదా?**

**ఫిరాయింపు ఎంఎల్‌ఎల అనర్హత పిటిషన్లపై ప్రశ్నలు సంధించిన సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ గవాయ్ ఉప ఎన్నికలు రావంటూ అసెంబ్లీలో సిఎం ప్రకటించడాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లిన పిటిషనర్ తరపు న్యాయవాది**



హైదరాబాద్ ,ఏప్రిల్ 02 ఆంధ్ర ప్రగతి: ఎంఎల్‌ఎల అనర్హత కేసులో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిం ది. ఎంఎల్‌ఎల అనర్హతపై నాలుగేళు స్పీకర్ ఎ లాంటి చర్యలు తీసుకోకపోయినా కోర్టులు చూ స్తూ ఉండాల్సిందేనా? అంటూ సుప్రీం ప్రశ్నించింది. న్యాయస్థానాలు రాజ్యాంగ పరిరక్షకులు గా వ్యవహరిస్తాయని జస్టిస్ బిఆర్ గవాయ్ స్ప ష్టం చేసారు. ఈ కేసులో తెలంగాణ అసెంబ్లీ స్పీక ర్ తరపున సీనియర్ న్యాయవాది జస్టిస్ ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. ఇదివరకే బిఆర్ఎస్ ఎంఎల్‌ఎలు పాడి కౌశిక్ రెడ్డి, కెటిఆర్, బిజె పి నేత మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టి వారి తరఫు లాయ ర్ల వాదనలు విన్నది. అసెంబ్లీ కార్యదర్శి తరపున సీనియర్ లాయర్ అభిషేక్ మను సింగ్వీ వాద న లు వినిపించనున్నారు. గురువారం ఉదయం 10 గంటలకు ధర్మాసనం సమయం కేటాయించిం ది. బుధవారం విచారణలో ప్రతివాదులుగా ఉన్న తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంఎల్‌ఎల తరఫు వాదనలు సుప్రీంకోర్టు ధర్మాసనం విన్నది. స్పీకర్‌కు రాజ్యాంగం కల్పించిన విశేషాధికారాలను కోర్టులు హరించలేవని, ఒకసారి ఆయన నిర్ణయం తీసుకున్నాకే న్యాయ సమీక్షకు అవకాశముంటుం దని ముకుల్ రోహిత్గీ కోర్టులో వాదించారు. స్పీకర్ కాలపరిమితితో నిర్ణయం తీసుకోవాలని కోర్టు చెప్పడం భావ్యం కాదని రోహత్గీ తెలిపారు. ఒక రాజ్యాంగ వ్యవస్థపై మరో రాజ్యాంగ వ్యవస్థ పెత్తనం చేయలేదని వాదనలు వినిపించారు.రోహిత్గీ వాదనలపైన స్పందించిన జస్టిస్ గవాయ్ ఆసక్తికర ప్రశ్నలు సంధించారు. సరైన సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు చెప్పలేమా అని ప్రశ్నించారు. ఈ మేరకు స్పీకర్‌కు విజ్ఞప్తి చేయడం లేదా ఆదేశించడమో చేయలేమా అంటూ వ్యాఖ్యానించారు. దీనిపై రోహత్గీ స్పందిస్తూ ఎంఎల్‌ఎలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన వారంలోనే న్యాయస్థానంలో పిటిషన్ వేశారన్నారు. ఒకదాని తర్వాత మరొక రిట్ పిటిషన్లు దాఖలు చేస్తూ వచ్చారని కనీసం పరిశీలించే అవకాశం కూడా లేకుండా పిటిషన్లు వేశారని వెల్లడించారు. ఫిరాయింపుపై పిటిషనర్ల ఇష్టానుసారం స్పీకర్ వ్యవహరించలేరని రోహత్గీ చెప్పారు. 2024 మార్చి 18న పిటిషనర్లు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారని, 2025 జనవరి 16న 10 మంది ఎంఎల్‌ఎలకు నోటీసులు జారీ చేసి స్పీకర్ తన విధులు నిర్వర్తిస్తున్నారని ఆయన అని కోర్టుకు తెలిపారు. ఈ పిటిషన్లపై ఫిర్యాదులు ఇచ్చినా స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఎందుకు చర్యలు తీసుకోలేదని కోర్టు పలుమార్లు అసహనం వ్యక్తం చేసింది. ఉప ఎన్నికలు రావంటూ సిఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రకటించిన అంశాన్ని కౌశిక్‌రెడ్డి తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

# అమరావతికి నిధులొచ్చాయ్



అమరావతి,ఏప్రిల్ 02 ఆంధ్ర ప్రగతి: రాజధాని అమరావతి నిర్మాణంలో కీలక అడుగు పడింది. ప్రపంచ బ్యాంకు నుంచి తొలి విడత రుణం కింద రూ.3,535 కోట్లు విడుదలయ్యాయి. ఈ నిధులు గురువారం రాష్ట్ర ప్రభుత్వ ఖాతాలో జమయ్యాయి. తాజాగా ప్రపంచ బ్యాంకు నిధులు విడుదల చేయడంతో త్వరలో ఆసియన్ డెవల్‌పమెంట్ బ్యాంకు(ఏడీబీ) నుంచి కూడా మొదటి విడత రుణం విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయి. రాజధాని కోసం ప్రపంచ బ్యాంకు రూ.6,700 కోట్లు, ఏడీబీ రూ.6,700 కోట్లు కలిపి మొత్తం రూ.13,600 కోట్లు అప్పుగా ఇస్తున్నాయి. మరో రూ.1,400 కోట్లను కేంద్రం ఏపీకి ప్రత్యేక సాయంగా అందిస్తోంది. ఈ నిధులను రాష్ట్ర రుణ పరిమితిలో (ఎఫ్ఆర్‌బీఎం) లెక్కించకూడదని కేంద్రం నిర్ణయించింది. హడ్కో నుంచి రూ.11,000 కోట్ల రుణ సమీకరణకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. దానికి సంబంధించి అనుమతి లేఖ కూడా రాష్ట్రానికి వచ్చింది. అలాగే, జర్మనీకి చెందిన ఆర్థిక సంస్థ నుంచి మరో రూ.5,000 కోట్ల రుణాలు తీసుకునేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి.

అమరావతి నిర్మాణం కోసం ప్రపంచ బ్యాంకు, ఏడీబీ చెరో రూ.6,700 కోట్ల చొప్పున రుణాన్ని గతేడాది డిసెంబరులో ఆమోదించాయి. దీనిలో భాగంగా ఈ ఏడాది జనవరిలోనే ప్రపంచ బ్యాంకు నుంచి మొదటి విడత అప్పు విడుదల కావాల్సి ఉంది. అయితే ఈ ప్రాంతం రాజధానిగా పనికిరాదని, అప్పు ఇవ్వొద్దంటూ కొందరు ఆ బ్యాంకుకు లేఖలు రాశారు. ఈ అభ్యంతరాలను పరిశీలించి నిర్ణయం తీసుకునేసరికి 2నెలలు ఆలస్యమైంది. 2018లో కూడా వైసీపీ ఇలాంటి కుట్రలే చేసి అమరావతికి అప్పు రాకుండా అడ్డుపుల్లలు వేసింది. కానీ, ఈసారి వారి ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. వాస్తవానికి 2018లోనే రాజధాని నిర్మాణానికి రుణం మంజూరు చేయడానికి ప్రపంచ బ్యాంకు అంగీకరించింది. కానీ ఆ నిధులు రాకుండా నాటి ప్రతిపక్ష నేత జగన్, విజయసాయిరెడ్డి కుట్రలు పన్నారు. అప్పటి ప్రభుత్వంపై పలు ఆరోపణలు చేస్తూ ప్రపంచ బ్యాంకుకు లేఖలు రాశారు. అమరావతి వరదలకు మునిగిపోతుందని పదేపదే ఈ-మెయిళ్లు పంపారు. రాజధాని గ్రామాలతో సంబంధంలేని రైతులతోనూ ఫిర్యాదులు చేయించారు. ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిందంటూ జగన్ రోతపత్రికలో విషపు కథనాలు వండివార్చారు. ఈ పరిణామాలతో ప్రపంచ బ్యాంకు వెనక్కి తగ్గింది. అనంతరం సీఎం అయిన జగన్... అమరావతి నిర్మాణానికి తమకు రుణం అక్కర్లేదని ప్రపంచ బ్యాంకుకు లేఖ రాశారు. 2014-19లో చేసుకున్న కాంట్రాక్టు అగ్రిమెంట్లను క్లోజ్ చేయకపోవడంతో కాంట్రాక్టర్లు తీవ్రంగా నష్టపోయారు. ఎన్టీఆర్ విగ్రహం, ఐకానిక్ బ్రిడ్జి, కరకట్ట రోడ్డు వంటి 19 పనులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటి విలువ రూ.16,871 కోట్లు. చంద్రబాబు సీఎం అయ్యాక వీటికి అంచనాలు తయారుచేశారు. 31 సంస్థలకు భూ కేటాయింపులకు ఆమోదం తెలిపారు. పనులకు టెండర్లు కూడా ఖరారు చేశారు

# ముంబై ఇండియన్స్ బస్సులో హల్‌చల్ చేసిన జాస్మిన్ వాలియా



జాస్మిన్ వాలియా రోజ్..ఇప్పుడు క్రికెట్ వీధుల్లో ఈ పేరే చర్చనీయాంశమౌతోంది. ప్రముఖ బ్రిటీష్ రియాలిటీ షో ది ఓన్లీ వే ఈజ్ ఎస్సెక్స్ ఫేమ్ అయిన జాస్మిన్ ఇటీవల టీమ్ ఇండియా క్రికెటర్, ముంబై ఇండియన్స్ సారధి హార్దిక్ పాండ్యాతో చెట్టపట్టాలేసుకుని తిరుగుతోంది. ముంబై ఇండియన్ సారధి హార్దిక్ పాండ్యా కొత్త గర్ల్ ఫ్రెండ్ ఇప్పుడు నాయిస్ క్రియేట్ చేస్తోంది. ఐపీఎల్ మ్యాచ్‌లలో సందడి చేస్తోంది. హార్దిక్ పాండ్యా ఎక్కడ ఆడుతుంటే అక్కడికి వాలిపోతోంది. నిన్న సోమవారం జరిగిన కేకేఆర్ వర్సెస్ ముంబై ఇండియన్స్ మ్యాచ్‌లో తళుక్కుమంది. అంతేకాకుండా కేకేఆర్ జట్టుపై విజయం తరువాత ఆ టీమ్ బస్సులో ప్రత్యక్షమైంది. స్టాండ్స్ నుంచి ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యాకు సపోర్ట్ చేస్తూ చిల్ చేసింది. దుబాయ్‌లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ 2025 లో కూడా జాస్మిన్ వాలియా ఫోటోలు, వీడియో తొలిసారిగా సోషల్ మీడియాలో వైర్ అయ్యాయి. స్ట్రైప్డ్ షర్ట్, నెర్డీ గ్లాస్‌లో హల్‌చల్ చేయడంతో ఇద్దరి మధ్య బంధంపై వస్తున్న పుకార్లకు బలం చేకూరింది. ఇద్దరూ తమ తమ సోషల్ మీడియా వేదికల్లో ఒకే రకమైన ఫోటోలు షేర్ చేయడాన్ని గమనించిన ఫ్యాన్స్ పుకార్లు ప్రారంభించారు. ఇద్దరూ గ్రీస్‌లో వెకేషన్ గడిపారనే వార్తలు కూడా వచ్చాయి. ఈ ఇద్దరూ షేర్ చేసిన ఫోటోల్లో బ్యాక్‌డ్రాప్ గ్రీస్ నేపథ్యం ఉండటం దీనికి కారణం. గత ఏడాది 2024 జూలైలో విడిపోతున్నట్టుగా హార్దిక్ పాండ్యా, నతాషా స్టాన్ కోవిక్ ప్రకటించాక హార్దిక్ వర్సెస్ జాస్మిన్ బంధంపై పుకార్లు మొదలయ్యాయి. నాలుగేళ్లు కలిసి ఉన్న తరువాత ఇద్దరూ అంగీకారంతో విడిపోవాలని నిర్ణయించుకున్నామని, కలిసి ఉండాలని చాలా ప్రయత్నించినా సాధ్యం కాలేదని ఇది కఠిన నిర్ణయమైనా తప్పడం లేదని ఇద్దరూ ప్రకటించారు. ఇప్పుడు హార్దిక్ పాండ్యాతో తిరుగుతున్నట్టుగా భావిస్తున్న కొత్త గర్ల్ ఫ్రెండ్ జాస్మిన్ వాలియా రోజ్ తమ బంధాన్ని క్లియర్ చేసేసింది. కేకేఆర్ జట్టుపై విజయం తరువాత ముంబై ఇండియన్స్ టీమ్ బస్ ఎక్కి హల్‌చల్ చేసింది. జాస్మిన్ వాలియా రోజ్ బ్రిటీష్ రియాలిటీ షో ది ఓన్లీ వే టు ఎస్సెక్స్‌తో ఫేమ్ తెచ్చుకుంది. 2017లో హిట్ అయిన బోమ్ డిగ్గీ విత్ జాక్ నైట్ పాటతో ప్రాచుర్యం పొందింది. బిగ్‌బాస్ 13 ఫైనలిస్ట్ ఆసిమ్ రియాజ్‌తో కలిసి 202లో నైట్స్ ఎన్ ఫైట్స్ మ్యూజిక్ వీడియో విడుదల చేసింది.

# అనికేత్ వర్మకు హార్దిక్ స్ఫూర్తి



2025 ఐపీఎల్?లో సన్?రైజర్స్ హైదరాబాద్ జట్టు నుంచి యంగ్ ప్లేయర్ అనికేత్ వర్మ వెలుగులోకి వచ్చాడు. ఈ 23ఏళ్ల కుర్రాడు అదిరే ఆటతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాడు. రీసెంట్‌గా దిల్లీ క్యాపిటల్స్‌పై అనికేత్ 41బంతుల్లోనే 74 పరుగులు చేసి ఔరా అనిపించాడు. అంతకుముందు లఖ్‌నవూపై 276 స్ట్రైక్‌రేట్‌తో విరుచుకుపడ్డాడు. దీంతో ఒక్కసారిగా అనికేత్‌కు ఫుల్ క్రేజ్ వచ్చింది. అయితే స్టార్ ప్లేయర్ హార్దిక్ పాండ్య అతడికి స్ఫూర్తిగా నిలిచాడని అనికేత్ అంకుల్ అమిత్ వర్మ వెల్లడించారు. తాను నాలుగేళ్లపాటు మ్యాగీ న్యూడిల్స్ తినే క్రికెట్ ప్రాక్టీస్‌కు వెళ్లినట్లు హార్దిక్ గతంలో పలు ఇంటర్వ్యూల్లో చెప్పాడు. ఇంటర్వ్యూల్లో హార్దిక్ మాటలు విన్న అనికేత్ కెరీర్‌ను సీరియస్‌గా తీసుకొని ప్రిపేర్ అయినట్లు అమిత్ పేర్కొన్నారు.'అనికేత్‌కు 14ఏళ్లు ఉన్నప్పుడు, ఈ న్యూస్ పేపర్‌లో ఓ వార్త చదివాను. ఓరోజు అకాడమీకి వెళ్తున్నప్పుడు అదే స్టోరీని అనికేత్‌కు చెప్పా. అప్పుడే అనికేత్‌లో ఆట పట్ల ప్యాషన్, పరుగుల దాహాన్ని నేను గమనించాను. కీలక ఆటగాడిగా మారతాడని అప్పుడే భావించా. ఒకసారి స్టేడియం చేరుకున్నాక, నా పాదాలను తాకిన అనికేత్ 'కొన్ని విషయాలు మీ దృష్టికి తీసుకొస్తున్నా' అని చెప్పాడు. అప్పుడు నేను నవ్వాను. కానీ, అతడు మాత్రం సీరియస్‌గా తీసుకున్నాడు. హార్దిక్ పాండ్య ఐపీఎల్‌లోకి డెబ్యూ చేసిన తర్వాత జాతీయ జట్టులోకి వచ్చాడు. అలాగే ఏదొక రోజు అనికేత్ కూడా ఆ స్థాయికి చేరతాడని అనుకుంటున్నాను' అని అమిత్ వెల్లడించారు. కాగా, ఉత్తర్‌ప్రదేశ్ ఝాన్సీకి చెందిన అనికేత్ మధ్యప్రదేశ్ తరపున దేశవాళీ క్రికెట్ ఆడాడు. ఐపీఎల్‌లోకి రాకముందు సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ ఆడాడు. మధ్యప్రదేశ్ ప్రీమియర్ లీగ్- %వీ్రూ% 200పైగా స్ట్రైక్‌రేట్‌తో బ్యాటింగ్ చేసి అనికేత్ ఔరా అనిపించాడు. భోపాల్ లెపార్డ్స్ తరపున ప్రాతినిధ్యం వహించిన ఈ కుర్రాడు 32 బంతుల్లోనే సెంచరీ బాదేశాడు. ఇలా వెలుగులోకి వచ్చిన అనికేత్‌ను సన్‌రైజర్స్ గతేడాది జరిగిన మెగా వేలంలో రూ.30లక్షల బేస్ ప్రైస్‌కు కొనుగోలు చేసింది.



# స్వంత మైదానంలో బెంగళూరుకు షాక్.. గుజరాత్ విజయం




%మొదటి రెండు మ్యాచ్‌ల్లోనూ గెలిచి జోరుమీదున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తమ స్వంత మైదానం అయిన చిన్నస్వామి స్టేడియంలో తడబడింది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీపై గుజరాత్ టైటాన్స్ ఘన విజయం సాధించింది. ఈ సీజన్‌లో బెంగళూరుకు తొలి షాకిచ్చింది. బెంగళూరు నిర్దేశించిన 169 పరుగుల లక్ష్యాన్ని 17.5 ఓవర్లలోనే ఛేదించి విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. ఈ సీజన్‌లో గుజరాత్‌కు ఇది రెండో విజయం కాగా, బెంగళూరుకు ఇదే తొలి ఓటమి.గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ టాస్ గెలిచి ఆర్సీబీకి బ్యాటింగ్ ఇచ్చాడు. షాట్ సెలక్షన్‌లో లోపం కారణంగా బెంగళూరు బ్యాటర్లు వికెట్లు పారేసుకున్నారు. అయితే లివింగ్ స్టన్ (54) సమయోచితంగా ఆడి హాఫ్ సెంచరీ చేయడంతో బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 169 పరుగులు చేసింది. జితేష్ శర్మ (33), టిమ్ డేవిడ్ (32) కీలక పరుగులు చేశారు. కోహ్లీ (7), దవ్‌దత్ పడిక్కళ్ (4), సాల్ట్ (14), రజిత్ పటీదార్ (12) నిరాశపరిచారు. గుజరాత్ బౌలర్లలో మహ్మద్ సిరాజ్ మూడు వికెట్లు పడగొట్టాడు. సాయి కిషోర్ రెండు వికెట్లు తీశాడు. అర్షద్, ఇషాంత్, ప్రసిద్ధ్ ఒక్కో వికెట్ తీశారు.170 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన గుజరాత్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. కెప్టెన్ గిల్ (14) స్వల్ప స్కోరుకే వెనుదిరిగాడు. అయితే జాస్ బట్లర్ (73) భారీ బౌండరీలు బాదుతూ మ్యాచ్‌ను గుజరాత్ వైపు తిప్పేశాడు. సాయి సుదర్శన్ (49) కూడా సమయోచితంగా రాణించాడు. వీరిద్దరూ చక్కగా ఆడడంతో మ్యాచ్ బెంగళూరకు దూరమైంది. చివర్లో రూథర్‌ఫోర్డ్ (30) కూడా రాణించాడు. దీంతో బెంగళూరు నిర్దేశించిన లక్ష్యాన్ని గుజరాత్ 17.5 ఓవర్లలోనే ఛేదించింది. బెంగళూరు బౌలర్లలో భువనేశ్వర్ కుమార్, హాజెల్‌వుడ్ చెరో వికెట్ తీశారు.

# పటౌడీ ట్రోఫీకి గుడ్ బై చెప్పాలన్న నిర్ణయంపై షర్మిలా ఠాగూర్ అసంతృప్తి



భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ), ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) సంయుక్తంగా పటౌడీ ట్రోఫీని రద్దు చేయాలనే ఆలోచనపై ప్రముఖ నటి షర్మిలా ఠాగూర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ప్రతిపాదనపై ఆమె బీసీసీఐ యొక్క విధానాన్ని ప్రశ్నించారు. తన భర్త, దివంగత మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ పేరు మీదుగా ఉన్న ఈ ట్రోఫీని తొలగించే ఆలోచనను ఆమె తప్పుబట్టారు.ఈ విషయంపై షర్మిలా ఠాగూర్ మాట్లాడుతూ, ట్రోఫీని రద్దు చేసే విషయం గురించి బీసీసీఐ తమకు ఎలాంటి అధికారిక సమాచారం ఇవ్వలేదని అన్నారు. అయితే, ఈసీబీ నుంచి తన కుమారుడు సైఫ్ అలీ ఖాన్ (బాలీవుడ్ హీరో)కు ఒక లేఖ అందిందని, అందులో వారు ఈ ట్రోఫీకి ముగింపు పలకాలని యోచిస్తున్నట్లు పేర్కొన్నారని తెలిపారు. ఒకవేళ బీసీసీఐ కూడా ఇదే నిర్ణయం తీసుకుంటే, మన్సూర్ అలీ ఖాన్ క్రికెట్‌కు చేసిన సేవలను గుర్తుంచుకోవాలనుకుంటున్నారా, లేక విస్మరించాలనుకుంటున్నారా అనేది వారే నిర్ణయించుకోవాలని ఆమె అన్నారు.మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ 1961 నుంచి 1975 వరకు భారత క్రికెట్ జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. ఆయన మరణానంతరం 1997 నుంచి భారత్, ఇంగ్లాండ్ మధ్య జరిగే టెస్ట్ సిరీస్‌కు ఆయన పేరును పెట్టారు. అయితే, పటౌడీ ట్రోఫీని ఎందుకు రద్దు చేయాలనుకుంటున్నారో కచ్చితమైన కారణం తెలియదు. రెండు దేశాలకు చెందిన ఇతర దిగ్గజాల పేరుతో ఈ ట్రోఫీని కొనసాగించే అవకాశం ఉందని తెలుస్తోంది. దీనిపై బీసీసీఐ నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# ఆసియాలోనే అతిపొడవైన రోప్ వే సిమ్లాలో..



పాప్యులర్ హిల్ స్టేషన్ సిమ్లాలో ఆసియాలోనే అతి పొడవైన రోప్‌వే ప్రాజెక్టు ఏర్పాటు కానుంది. మొత్తం 13.79 కిలోమీటర్ల పొడవున నిర్మించనున్న ఈ రోప్‌వే పర్యాటకానికి మరింత ఊతమిస్తుందని భావిస్తున్నారు. తారాదేవి-సిమ్లా రోప్‌వే ప్రాజెక్టు ఇప్పటికే ప్రారంభమైంది. హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) మోడల్ కింద రోప్ వే అండ్ రాపిడ్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రూ. 1,734.40 కోట్ల వ్యయంతో చేపడుతోంది. ఇది ప్రపంచంలోనే రెండో అతి పొడవైన రోప్ వే కానుంది. ఈ రోప్‌వే మాతా తారాదేవి-సంజౌలి మధ్య నడుస్తుంది. సిమ్లా, సమీప ప్రాంతాల్లోని 15 కీలక స్టేషన్లను ఇది కలుపుతుంది. ప్రతి గంటకు దాదాపు 2వేల మంది.. రెండు వైపుల నుంచి ప్రయాణించే వీలు కలుగుతుంది. ఈ రోప్‌వేలో మొత్తం 660 కేబిన్లు ఉంటాయి. ఒక్కో కేబిన్‌లో 8 నుంచి 10 మంది వరకు ప్రయాణించవచ్చు. ప్రతి రెండుమూడు నిమిషాలకు క్యాబిన్లు స్టేషన్లకు చేరుకుంటాయి. కాగా, ప్రపంచంలోనే అత్యంత పొడవైన రోప్‌వే బొలీవియాలో ఉంది. దీని పొడవు దాదాపు 32 కిలోమీటర్లు.



# టీమ్ నుంచి మారాలనుకుంటున్న యశస్వి

## ముంబయి క్రికెట్ అసోసియేషన్ కు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ కోరుతూ లేఖ

భారత జట్టులో సంచలన ప్లేయర్ యశస్వి జైస్వాల్. ఓపెనర్‌గా దూకుడైన బ్యాటింగ్‌తో ప్రత్యర్థులపై ఆధిపత్యం ప్రదర్శిస్తుంటాడు. అయితే ఈ భారత యువ ఓపెనర్ యశస్వి జైశ్వాల్ కీలక నిర్ణయం తీసకున్నాడు. దేశవాళీ క్రికెట్ లో తన స్టేట్ టీమ్ నుంచి మారాలనుకుంటున్నట్లు వెల్లడించాడు. ఈ మేరకు ముంబయి క్రికెట్ అసోసియేషన్ కు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ కోరుతూ లేఖ రాశాడు."మా నుంచి అతడు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ కోరాడు. గోవాకు మారాలనుకుంటున్నట్లు తెలిపాడు. ఇది అతడి వ్యక్తిగత నిర్ణయం." అని ఎమ్‌సీఏ తెలిపింది. అలానే జైశ్వాల్ కు దగ్గరగా ఉన్న ఓ ప్రతినిధి కూడా ఈ విషయాన్ని కన్ఫామ్ చేశారు. కాగా, 2025-26 సీజన్ లో జైశ్వాల్ గోవా జట్టుకు కెప్టెన్ గా వ్యవహరిస్తాడని సమాచారం అందింది.టీమిండియా క్రికెటర్లందరూ అంతర్జాతీయ మ్యాచులు లేని సమయంలో కచ్చితంగా దేశవాళీ క్రికెట్ ఆడాలని బీసీసీఐ ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో గత సీజన్ లో ముంబయి జట్టు తరపున ఆడిన జైశ్వాల్.. రంజీ ట్రోఫీలో జుమ్ము కశ్మీర్ తో జరిగిన మ్యాచులో ఆడాడు. ఆ మ్యాచులో 4,26 పరుగులు చేశాడు. 17ఏళ్ల వయసులో ముంబయి జట్టులోకి వచ్చిడా యశస్వి. 2018-19 సీజన్ లో ముంబయి జట్టు తరపున రంజీ ట్రోఫీ అరంగేట్రం చేశాడు. 2022 సీజన్‌లో కేవలం మూడు మ్యాచుల్లోనే 83 సగటుతో 498 పరుగులు సాధించాడు. అతడి అత్యధిక వ్యక్తిగత స్కోరు 181. ఆ సీజన్ లో ముంబయి ఫైనల్‌కు చేరడంలో కీలక పాత్ర కూడా పోషించాడు. 2019-20లో విజయ్ హజారే ట్రోఫీలో డబుల్ సెంచరీ బాది అందరి దృష్టిని ఆకర్షించాడు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక


# 'మ్యాడ్' హీరో సంగీత్ శోభన్ తో కొత్త సినిమా ప్రకటించిన మెగా డాటర్ నిహారిక

మెగా డాటర్ నిహారిక కొణిదెల గతేడాది కమిటీ కుర్రోళ్లు సినిమాతో నిర్మాతగా మారిన విషయం తెలిసిందే. తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌లో కొత్త డైరెక్టర్, కొత్త నటీనటులతో చిన్న సినిమాగా వచ్చిన కమిటీ కుర్రోళ్లు చిత్రం రూ. 50 కోట్ల వసూళ్లు సాధించింది. ఇప్పుడు నిహారిక నిర్మాతగా రెండో సినిమా వస్తోంది. నేడు నిహారిక తన రెండు సినిమాని అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమాకు మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాల్లో అద్భుతమైన నటనతో ఆకట్టుకున్న యువ కథానాయకుడు సంగీత్ శోభన్ ఈ చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. సంగీత్ సోలో హీరోగా నటించనున్న తొలి సినిమా ఇదే. ఇది వరకే నిహారిక రూపొందించిన వెబ్ ప్రాజెక్ట్స్‌లో హీరో సంగీత్ శోభన్, డైరెక్టర్ మానస శర్మ భాగమయ్యారు. జీ5తో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ రూపొందించిన వెబ్ సిరీస్ 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ'కి మానస శర్మ రచయితగా... సోనీ లివ్ రూపొందించిన 'బెంచ్ లైఫ్'కి దర్శకురాలిగా పని చేశారు. తాజాగా పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ రూపొందించనున్న ఈ సినిమాతో మానస శర్మ ఫీచర్ ఫిల్మ్ డైరెక్టర్‌గా అరంగేట్రం చేస్తున్నారు. ఈ చిత్రానికి మానస శర్మ కథను అందించగా మహేశ్ ఉప్పల కో రైటర్‌గా స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందించారు. మన్యం రమేశ్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.





# మిరాయ్‌లో రానా?

గతేడాది సంక్రాంతికి చిన్న సినిమాగా రిలీజైన హను మాన్ మూవీతో ఎవరూ ఊహించని బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్నాడు తేజ సజ్జ. ఆ సినిమాతో తేజ క్రేజ్ పూర్తిగా మారిపోయింది. ఒక్కసారిగా అతనికి పాన్ ఇండియా లెవెల్ లో ఫాలోయింగ్ ఏర్పడింది. ఒక్క మాటలో చెప్పాలంటే హను మాన్ సినిమా యంగ్ హీరో తేజ సజ్జ స్థాయిని అమాంతం పెంచేసింది. హను మాన్ తో వచ్చిన క్రేజ్ ను నిలుపుకోవాలనే ఉద్దేశంతో తేజ తన తర్వాతి సినిమాల ఎంపిక విషయంలో ఎంతో ఆచితూచి వ్యవహరిస్తున్నాడు. ప్రస్తుతం తేజ మిరాయ్ అనే సినిమాలో నటిస్తున్నాడు. ముందుగా ఈ సినిమాను చిన్న స్థాయిలోనే మొదలుపెట్టారు. కానీ హను మాన్ తర్వాత తేజ స్థాయి పెరగడంతో సినిమా స్థాయిని కూడా పెంచారు. ! కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ కూడా సూపర్ హీరో సినిమాగానే తెరకెక్కుతుంది. ఈ సినిమాపై ఇప్పటికే ఆడియన్స్ లో మంచి అంచనాలున్నాయి. మిరాయ్ లో మంచు మనోజ్ విలన్ పాత్రలో నటిస్తుండగా, ఇప్పుడు ఈ సినిమా గురించి మరో ఇంట్రెస్టింగ్ న్యూస్ సోషల్ మీడియాలో వినిపిస్తోంది. మిరాయ్ లో ఓ క్రేజీ యాక్టర్ యాడ్ అవుతున్నట్టు సమాచారం. అతను మరెవరో కాదు దగ్గుబాటి రానా. మిరాయ్ లో రానా ఓ పవర్‌ఫుల్ పాత్రలో నటించనున్నట్టు చిత్ర యూనిట్ ద్వారా సమాచారం అందుతుంది. ఇప్పుడు రానా చేస్తున్న ఈ క్యారెక్టర్ ను ముందుగా దుల్కర్ సల్మాన్ తో చేయించాలని దర్శకనిర్మాతలు అనుకున్నారట. కానీ ఆయన బిజీగా ఉండి కాల్షీట్స్ ఖాళీగా లేకపోవడంతో ఇప్పుడు ఆ పాత్ర రానా దగ్గరకు వెళ్లినట్టు తెలుస్తోంది. ఈ సినిమాలో తేజ సజ్జకు జోడీగా రితికా నాయర్ నటిస్తుండగా, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ సినిమాను భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది. ముందు చిన్న బడ్జెట్ తో మొదలైన ఈ సినిమా ఇప్పుడు తేజ క్రేజ్ ను దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ ను భారీగా పెంచారని తెలుస్తోంది. ఈగల్ సినిమా తర్వాత కార్తీక్ ఘట్టమనేని డైరెక్ట్ చేస్తున్న సినిమా ఇదే. ఈ సినిమాతో ఎలాగైనా తన సత్తా చాటాలని చూస్తున్నాడు కార్తీక్.



# 'విశ్వంభర' కోసం చిరుసాంగ్

మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం నటిస్తున్న చిత్రం 'విశ్వంభర'. బింబిసార ఫేం డైరెక్టర్ వశిష్ట తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో చిరు సరసన త్రిష నటిస్తోంది. ఈ మూవీని యూవి క్రియేషన్స్ భారీ ఎత్తున నిర్మిస్తోంది. భారీ అంచనాల మధ్య రూపొందుతున్నఈ సినిమా కోసం మెగా అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈక్రమంలో ఓ ఆసక్తికర వార్తా టాలీవుడ్ సర్కిల్లో చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాలో చిరుతో ఓ సాంగ్ పాడించేందుకు మేకర్స్ సిద్ధమైనట్లు సమాచారం. ఇప్పటికే సాంగ్ పాడేందుకు చిరు ఓకే చెప్పినట్లు తెలుస్తోంది. దీనిపై మేకర్స్ త్వరలోనే అధికారిక ప్రకటన చేయనున్నట్లు వార్తలొస్తున్నాయి. గతంలో చిరు.. మృగరాజు సినిమాతోపాటు పలు సినిమాలో పాటలు పాడి అలరించారు. చాలా కాలం తర్వాత మరోసారి మెగాస్టార్ తన గాత్రంతో అలరించనున్నారు.



# కథ తప్ప నేనేం పట్టించుకోను: నాని

విజయాల పరంపర కొనసాగిస్తున్న తాను సక్సెస్ ఫుల్ డైరెక్టర్లతోనే చేయొచ్చు, అయితే పరాజయాలు ఎదుర్కొంటున్న దర్శకులతోనూ నటించానని హీరో నాని అన్నారు. కథ నచ్చితే చాలు, మిగతా విషయాలను పట్టించుకోనని ఆయన స్పష్టం చేశారు. హీరోగా, నిర్మాతగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నాని, ప్రస్తుతం కథానాయకుడిగా హిట్ 3, ది ప్యారడైజ్ సినిమాలతో బిజీగా ఉన్నారు. ఇటీవల ఆయన కోర్ట్ మూవీని నిర్మించిన విషయం తెలిసిందే. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాల గురించి మాట్లాడారు. కథల ఎంపిక విషయంలో తన నిర్ణయాలు చూసి చాలామంది ఆశ్చర్యపోయేవారని అన్నారు. కథల ఎంపికకు ప్రత్యేకంగా ఫార్ములా ఏమీ లేదని, ప్రేక్షకుల కోణంలోంచి చూస్తానని తెలిపారు. తాను నిర్మించిన కోర్ట్ మూవీని థియేటర్‌లో చూడటానికి ఎవరూ రారని, ఇది ఓటీటీ సినిమా అని చాలామంది అన్నారని గుర్తు చేశారు. చిన్న సినిమాలను థియేటర్లలో చూసేందుకు ఎవరు వస్తారని చాలామంది ప్రశ్నించారని, తన కార్యాలయంలో పనిచేసేవారు సైతం సందేహాలు వ్యక్తం చేశారని నాని అన్నారు. అయితే ఎడిటింగ్ రూమ్‌లో సినిమా చూసిన వెంటనే ఇది బ్లాక్‌బస్టర్ అవుతుందని చెప్పానని ఆయన గుర్తు చేసుకున్నారు.



# డ్రాగన్ బ్యూటీ క్రేజ్



ఎన్ని సినిమాలు చేశామన్నది కాదు ఎప్పుడు పాపులర్ అయ్యామన్నది ముఖ్యం అన్నట్టుగా ఇండస్ట్రీకి వచ్చి ఎన్నాళ్లయ్యింది అన్నది కాదు. ఎప్పుడు క్రేజ్ తెచ్చుకున్నాం అన్నది హీరోయిన్స్ కి లెక్క ఉంటుంది. అలా చేస్తున్న సినిమాలతో సినిమా సినిమాకు తమ రేంజ్ పెంచుకునే వారిలో చాలామంది భామలు ఉండగా వారిలో కొత్తగా డ్రాగన్ బ్యూటీ కయదు లోహర్ చేరింది. ప్రదీప్ రంగనాథన్ తో డ్రాగన్ సినిమాలో అమ్మడు నటించగా ఆ సినిమాతో సూపర్ పాపులారిటీ తెచ్చుకుంది. %ఐతే ఈ సినిమాలో ఆమె పర్ఫార్మెన్స్ కి అదిరిపోయే మార్కులు పడ్డాయి. డ్రాగన్ ముందు వరకు కయదు రేంజ్ వేరు. ఆ సినిమా రిలీజ్ అయ్యాక కయదు లెవెల్ మారిపోయింది. డ్రాగన్ హిట్ తో యూత్ లో కయదుకి సూపర్ ఫాలోయింగ్ ఏర్పడింది. ఐతే డ్రాగన్ బ్యూటీ తన పాపులారిటీకి తగినట్టుగానే ప్లానింగ్ చేస్తుంది.

ఇప్పటికే తెలుగు, తమిళ్ లో వరుస ఆఫర్లు అందుకుంటుంది కయదు. అనుదీప్ కెవి, విశ్వక్ సేన్ కాంబినేషన్ లో వస్తున్న సినిమాలో అమ్మడు లక్కీ ఛాన్స్ అందుకుంది. జాతిరత్నాలు సినిమా డైరెక్టర్, మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరో కాబట్టి ఈ సినిమా తప్పనిసరిగా కయదుకి మంచి హిట్ ఇస్తుందని నమ్ముతున్నారు. ఇదిలాఉంటే అమ్మడు సోషల్ మీడియా లో కూడా సందడి చేస్తుంది. ఆడియన్స్ లో తనకు వచ్చిన ఈ ఐడెంటిటీని మరింత పెంచుకునేలా చేస్తుంది కయదు లోహార్. అమ్మడు ఇలా ఫోటో షేర్ చేస్తే చాలు అలా వైరల్ అయిపోతున్నాయి. ముఖ్యంగా తెలుగు ఆడియన్స్ అయితే కయదు అంటే చాలా క్రేజీగా ఉన్నారు. ఆల్రెడీ కయదు టాలెంట్ చూసే శ్రీవిష్ణు అల్లూరి సినిమాకు ఆమెకు తీసుకున్నాడు. కానీ ఆ సినిమా వర్క్ అవుట్ కాకపోవడంతో ఆమెను ఎవరు పట్టించుకోలేదు. డ్రాగన్ సినిమా సక్సెస్ తర్వాత శ్రీవిష్ణు అల్లూరి సినిమా వీడియోస్ ట్రెండ్ అయ్యాయంటే కయదుకి తెలుగులో ఉన్న ఫాలోయింగ్ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు.

ఐతే పాపులారిటీ అందరికీ వస్తుంది కానీ దాన్ని సక్సెస్ ఫుల్ కెరీర్ గా మలచుకోవడంలోనే కథానాయికల క్లవర్ నెస్ ఆధారపడి ఉంటుంది. అందుకే కయదు కూడా మంచి ప్లానింగ్ తోనే సినిమాలు చేస్తున్నట్టు తెలుస్తుంది. మరి తెలుగులో అమ్మడికి వచ్చిన ఈ క్రేజ్ తో స్టార్ హీరోయిన్ రేంజ్ కి వెళ్లేలా తన సినిమాల సెలక్షన్ ఉంటుందా లేదా అన్నది చూడాలి.

# కమిట్‌మెంట్ అడిగారంటూ ఓపెనైన నటి

టాలీవుడ్ లో వరుస చిత్రాల్లో నటిస్తోంది రెబా మోనికా జాన్. జారుకండి అనే తమిళ చిత్రంతో కెరీర్ ప్రారంభించిన రెబా తెలుగులోను పలు చిత్రాల్లో నటించింది. శ్రీవిష్ణు సమాజవరగమనలో నటించింది. ఇటీవలే మ్యాడ్ స్క్వేర్ లో చిన్న పాత్రలో నటించింది. కానీ పెద్ద ఇంపాక్ట్ చూపించింది. ఈ సందర్భంగా మ్యాడ్ స్క్వేర్ లో అవకాశం కల్పించిన నిర్మాతలు, ఇతర బృందానికి రెబా మోనికా జాన్ అభినందనలు తెలిపింది. %తాజాగా ఓ చాటింగ్ సెషన్ లో కెరీర్ ఆరంభంలో తనకు ఎదురైన కాస్టింగ్ కౌచ్ గురించి మాట్లాడి షాకిచ్చింది. అవకాశాల కోసం వెతుకుతున్న క్రమంలో తనను కమిట్ మెంట్ అడిగారని చెప్పిన రెబా.. కొందరైతే డేటింగ్ కి వస్తావా? అని కూడా అడిగినట్టు తెలిపింది. కొందరు ఎలాంటి భయం లేకుండా ఇలాంటివి అడిగేస్తారని తెలిపింది. .. రెబా తనదైన అందం, నటన, అద్భుతమైన స్పీచ్ లతో హృదయాలను గెలుచుకుంటోంది. టాలీవుడ్ కోలీవుడ్ సహా మాలీవుడ్ లోను నటిస్తోంది. రెబా కాస్టింగ్ కౌచ్ అనుభవంపై ఓపెన్ అయిన వీడియో క్లిప్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్ గా మారింది. ఐదేళ్ల క్రితం మీటూ ఉద్యమం ప్రారంభమైనప్పటి నుంచి చాలా మంది కథానాయికలు లైంగిక వేధింపుల గురించి బహిరంగంగా మాట్లాడారు. రెబా మౌనిక ఇప్పుడు ఓపెన్ గా తనకు ఎదురైన వేధింపుల గురించి ప్రకటించింది. అయితే బహిరంగంగా వేదికలపై ఇలాంటి ప్రకటనలు చేసేవారికి ఇటీవల అవకాశాలు తగ్గుతున్నాయ్. అయినా ధైర్యంగా మాట్లాడకపోతే ఎప్పటికీ ఈ పరిస్థితి మారదు.


రెబా మోనికా జాన్.